మంచిమాట
నీ తప్పును ఈరోజు కప్పిపుచ్చుకున్నంత మాత్రాన, రేపటి దాని పర్యవసానాన్ని తప్పించుకోలేవు.

TGTEL/25/A1132

మానవాళికి

# జనంవార్త

ప్రతి అక్షరం.. జనం కోసం..


'జనంవార్త'
మీ వ్యాపార, ఉద్యోగ, రాజకీయ, వివాహ, జన్మదిన తదితర ప్రకటనల కోసం సంప్రదించండి...
సెల్ : 8522 055 889

మేడ్చల్ | సంపుటి : 1 | సంచిక : 348 | మంగళవారం , జూన్ 16, 2026 | పేజీలు - 8 | వెల: 2 /- | ఎడిటర్ : దూసరి రవీందర్ గౌడ్


## ఇరాన్, అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది: ట్రంప్



**హైదరాబాద్,జూన్ 15 :**పశ్చిమాసియాలో గత నాలుగు నెలలు గా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ దేశాలు చారిత్రా త్మక శాంతి ఒప్పందానికి వచ్చాయి. దౌత్యపరమైన చర్చల అనంతరం రెండు దేశాలు తమ శత్రుత్వాన్ని వీడి, లెబనాన్ సహా అన్ని ప్రాంతాలలో సైనిక చర్యలను శాశ్వతంగా నిలిపివేయడానికి అంగీకరించాయని పాకిస్థాన్ మిగతా2లో...

## కేరళలో నిపా వైరస్ కలకలం..

### - అప్రమత్తమైన తమిళనాడు సర్కారు




**న్యూఢిల్లీ,జూన్ 15 :**పొరుగు రాష్ట్రమైన కేరళలోని కోజికోడ్ లో నిపా వైరస్ అనుమానిత కేసు నమోదు కావడంతో తమిళనాడు ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ రాష్ట్రంలోకి వ్యాపించకుండా నిరోధించేందుకు కేరళ-తమిళనాడు సరిహద్దుల్లోని నీలగిరి జిల్లా యంత్రాంగం నిఘా మిగతా2లో...



## తెలంగాణ ఉద్యమం నాలో స్ఫూర్తి నింపింది

### - జనసేన అధినేత పవన్ కల్యాణ్

**ఢిల్లీ ,జూన్ 15 :** తెలంగాణ ఉద్యమం తనలో స్ఫూర్తినింపిందని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణ యువత బలిదానాలు తనను కదిలించాయని వెల్లడించారు. జనసేన ఆధ్వర్యంలో జాతీయ సమగ్రత కోసం సేన ప్రస్థానం పేరిట ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ నేల కోసం జనసేన తన వంతు కృషి చేస్తుందని అన్నారు.తెలంగాణ ఆవిర్భావం రోజున జనసేన ఆధ్వర్యంలో సమావేశానికి అనుమతి కోరగా మిగతా2లో...

# హైదరాబాద్ అభివృద్ధిని విస్మరించిన కేంద్రమంత్రి

- కెసిఆర్ కనుసన్నల్లో పనిచేస్తున్న గంగాపురం
- ఎన్వోసి ఇప్పించడంలో కూడా విఫలం
- ఎల్ అండ్ టికి రుణ బదలాయంపును అడ్డుకున్న పెద్దమనిషి
- అభివృద్ధి జరిగితే పుట్టగతులు ఉండవనే భయంలో బిజెపి
- మోడీ హామీల అమలుపై చెప్పండి...నేను రాజీనామాకు సిద్ధం
- మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి లక్ష్యంగా సిఎం రేవంత్ విమర్శలు




**హైదరాబాద్,జూన్ 15 :** మెట్రో విస్తరణను బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణ జరిగేచోట బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలే ఉన్నారని తెలిపారు. సమస్యలపై మాట్లాడదామంటే కేంద్రమంతి కిషన్‌రెడ్డి సమయం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సోమవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మాట్లాడాలని సూచించారు. మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి నిధులు విడుదల చేయిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. లోన్ బదిలీ కాకుండా కిషన్‌రెడ్డి వల్లే మెట్రో విస్తరణ ఆగిందని ఆరోపించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని సూచించారు. అంతా తామే భరిస్తామని.. మిగతా2లో...



## డిమాండ్ ఉన్న వరి వంగడాలకే ప్రోత్సాహం

- తెలంగాణ వరి ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్
- రైతులు వాటినే పండించేలా దిశా నిర్దేశం
- మిల్లర్లు కొనుగోలు చేసే రకాలను పండిస్తే మేలు
- ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
- కేబినేట్ సబ్‌కమిటీలో డిప్యూటి సిఎం భట్టి సూచనలు

**హైదరాబాద్,జూన్ 15 :** రాష్ట్రంలో 8 మేలురకం వరి వంగడాల సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విదేశాల్లో తెలంగాణ బియ్యానికి బాగా డిమాండ్ ఉందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. మద్దతు ధర కంటే ఎక్కువ ధర పలికే అవకాశం ఉందని వెల్లడించారు. తెలంగాణ సోనామసూరి సహా ఎగుమతులకు అనుకూలమైన వరి రకాలపై రైతన్నలు దృష్టిపెట్టాలని సూచించారు. ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మిగతా2లో...



## తెలంగాణలో 18 నుంచి భారీ వర్షాలు

### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి

**హైదరాబాద్,జూన్ 15 :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 18వ తేదీ నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మిగతా2లో...

## తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం

### - రాజ్‌భవన్ స్కూల్‌లో ప్రారంభించిన మంత్రి పొన్నం




2లో

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో ప్రజలకు చేరువయ్యాం

- కొన్ని విభాగాలు ఇంకా ప్రజల్లోకి వెళ్లలేక పోయాయి
- అన్ని శాఖలు చేపట్టిన కార్యక్రమాలకు ప్రచారం కల్పించాలి
- గ్రామాల్లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- మీడియా, డిజిటల్ మీడియా ద్వారా చేసిన పనులకు ప్రాచుర్యం
- క్షేత్రస్థాయిలో వెళ్లని అధికారులపై చర్యలు తప్పవు
- ప్రగతి ప్రణాళికపై సచివాలయంలో సిఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్,జూన్ 15 :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలను కొన్ని విభాగాలు ఆశించినంతగా చెప్పుకోలేక పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వెంటనే అన్ని శాఖలు తాము చేపట్టిన కార్యక్రమాలకు తగినంత ప్రచారం కల్పించాలని సూచించారు. సంబంధిత ఉన్నతాధి కారులు ఆ బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. మీడియా, డిజిటల్ మీడియా ద్వారా మిగతా2లో...

# పవన్ కళ్యాణ్‌ను ఆడిస్తున్న బిజెపి

- బిజెపి కుట్రలో పావుగా మారిన పవన్
- ఇష్టం వచ్చినట్లు తెలంగాణపై మాట్లాడితే ఊరుకోం
- పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ హెచ్చరిక



**హైదరాబాద్,జూన్ 15 :**పవన్ కళ్యాణ్ పదే పదే తెలంగాణను కించపరిచేలా మాట్లాడుతున్నారని, ఆయన వ్యాఖ్యల వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. రాజకీయాల్లో విచ్చలవిడిగా మాట్లాడటానికి ఇదేమీ సినిమా కాదని మహేష్ కుమార్ గౌడ్ హితవు పలికారు. ఈ మేరకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంపై, కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలపై కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కళ్యాణ్ స్వతహాగా మాట్లాడడం లేదన్నారు. కేంద్రంలోని మోడీ, ఇతర బీజేపీ నేతలు కించపరిచేలా స్క్రిప్ట్ ఇస్తే, దాని ప్రకారం పవన్ మాట్లాడుతున్నారు. ఆయన పూర్తిగా బీజేపీ ఆడించే తోలుబొమ్మలా మారిపోయారని దుయ్యబట్టారు. తెలంగాణ ఆవిర్భావాన్ని, రాష్ట్ర విభజనను మిగతా2లో...

## సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

- ఓపెన్ కాస్ట్‌లత విస్తరణతో సంస్థకు నష్టం
- సింగరేణి బకాయిలు 50వేల కోట్లు చెల్లించాలి
- కార్మికుల హక్కుల కోసం హెచ్ఎంఎస్‌తో కలసి పోరాటం
- బొగ్గుబాయిబాట కార్యక్రమంలో టిఆర్ఎస్ చీఫ్ కవిత



2లో

TGTEL/25/A1132
మనవాళికి
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# హైదరాబాద్ అభివృద్ధిని విస్మరించిన కేంద్రమంత్రి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్‌వోసి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా మెట్రోను తాము విస్తరిస్తామని కేంద్ర పెద్దలతో తాము చెప్పామని పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం జరుగుతోందని మెట్రోపై కిషన్‌రెడ్డి కుట్ర పన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణం ఇవ్వకపోతే కనీసం ఎన్‌వోసి అయినా ఇప్పించరా? అని నిలదీశారు. నిధులు ఇప్పించి ఎన్‌వోసి ఇస్తే శాలువా కప్పి ఆయనను సన్మానిస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డిని కేసీఆర్ తిట్టినట్లు తాను తిట్టలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేంద్రమంత్రి పనిచేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు లొంగిపోయి కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఆయన వెనుక కేటీఆర్ ఉన్నారని ఆరోపించారు. కేటీఆర్ కుట్రలకు కేంద్రమంత్రి సహకరిస్తున్నారని ఆక్షేపించారు. కేటీఆర్ కుట్రలు చేస్తుంటే.. కిషన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డికి అంత తెలివిలేదని.. కేటీఆర్ చెప్పిందే చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మెట్రోలో ప్రయాణించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచిస్తున్నారని తెలిపారు. ప్రధాని సూచనలను తాము అమలు చేయాలని చూస్తుంటే.. ఆయన ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఫేజ్-1ను కేంద్రం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఫేజ్-2 నిర్మించుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతులు, నిధులు వచ్చాయని ప్రస్తావించారు. హైదరాబాద్‌కు మాత్రం అనుమతులు, నిధులు ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. విశాఖపట్నం మెట్రో నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చారని తెలిపారు. తెలంగాణపై కేంద్రానికి ఎంత వివక్ష ఉందో ఈ విషయంలో అర్థమవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని విమర్శించారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. అయితే, ఏడాదికి రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఆ సంస్థ ఒప్పుకోవట్లేదని వివరించారు. రూ.30వేల కోట్ల ఎల్అండ్‌టీ ఆస్తుల్ని రూ.15వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉంది. ఐఆర్ఎఫ్‌సీ నుంచి ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల రుణాలు ఇప్పించాం. ఆ మొత్తానికి 4 శాతం వడ్డీగా రుణం ఇప్పించాం. రేవంత్‌రెడ్డిని తేలికగా పని చేయిస్తే.. తెలంగాణలో భాజపాకి ఇబ్బందులు వస్తాయని సహచర కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్‌రెడ్డి చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా.. లోన్ డబ్బులు ఎల్అండ్‌టీకి ట్రాన్స్‌ఫర్ కాలేదన్నారు. ఐఆర్ఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. తెలంగాణ నుంచి కేంద్ర క్యాబినెట్‌లో ఉన్న కిషన్‌రెడ్డికి నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ కలిసి ఆయన మెట్రో ఫేజ్-2ను అడ్డుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు కేసీఆర్ సహకరించినందుకు కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారు. అహ్మదాబాద్, విశాఖ మెట్రోలకు అనుమతులిచ్చి హైదరాబాద్‌కు ఆపారు. తెలంగాణపై కేంద్రం వివక్ష కొనసాగిస్తోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం వద్దే మెట్రో ఫేజ్-2 ఆగింది. హైదరాబాద్‌కు 2023లోనే ట్రిపుల్ ఆర్‌ను కేంద్రం ప్రకటించింది. అది ఇంకా సాకారం కాలేదు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చి నెరవేర్చలేదు. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని అన్నారు. అన్నింటికీ బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేస్తే.. మేమూ చేస్తాం అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# డిమాండ్ ఉన్న వరి వంగడాలకే ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఎగుమతి రకాల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీకి వ్యవసాయ నిపుణుల కీలక సూచనలు చేశారని తెలిపారు. ఆ 8 రకాల వంగడాలతోనే రైతులకు లాభాలు వస్తాయని వివరించారు. మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఆదరణ ఉన్న బియ్యం ఉత్పత్తిని పెంచాలని సూచించారు. రైతుల ఆదాయం పెంచే పంటల సాగును ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో రైతులకు చైతన్య సదస్సులు నిర్వహించాలని సూచించారు. రైతులకు మార్కెట్ ఆధారిత పంటల సాగుపై మార్గనిర్దేశర చేయాలని నిర్ణయించామని అన్నారు. డిమాండ్ లేని వరి రకాల సాగును క్రమంగా తగ్గించాలని చెప్పారు. వినియోగదారులు, మిల్లర్లు కోరుకునే వరి రకాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎగుమతులకు అనుకూలమైన నిర్దిష్ట వరి రకాల సాగు విస్తరణపై దృష్టి పెట్టాలని భట్టి విక్రమార్క మార్గనిర్దేశం చేశారు. వానాకాలం సాగుపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు పక్రియను కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. రైతులకు నష్టాలు రాకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల ప్రణాళిక చేపట్టాలని సూచించారు. నాణ్యమైన బియ్యం ఉత్పత్తి, నిల్వ, మార్కెటింగ్ వ్యవస్థలను బలోపేతం చేయాలని నిర్ణయించామని చెప్పారు. రైతులకు లాభదాయకమైన, ఎగుమతి అవకాశాలు ఉన్న వంగడాలపై ప్రత్యేక ప్రోత్సా హకా లని పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు, నిల్వ సదుపాయాలపై నిరంతర సమీక్షా సమావేశాలు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం

**హైదరాబాద్,జూన్ 15 :**తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం ప్రారంభమైంది. సోమవారం ఉదయం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసిన మంత్రి.. వారికి పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే విధంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. వారంలో 6 రోజులు మంచి బ్రేక్‌ఫాస్ట్ పాలు, రాగి జావాను అందిస్తున్నామని.. దాదాపు రూ.800 కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థులను ప్రైవేట్ స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్లకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ స్కూల్లో చదివితేనే ప్రభుత్వ పథకాలు అందుతాయనే రోజులు రానున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలు కావాలి కానీ ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూల్ వద్దు అనే భావన ఉందన్నారు. దాన్ని తొలగించేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు రూ.800 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కలెక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

## సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

**మంచిర్యాల,జూన్ 15 :** సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు జరుగుతున్నాయని టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆరోపించారు. కొత్త బొగ్గు బావులు తెచ్చుకుంటే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని, మన హక్కైన డిపెండెంట్ ఉద్యోగాల కోసం రాజీలేని పోరాటం చేయాల్సి ఉందన్నారు. సింగరేణిని కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే.. వెంటనే సింగరేణికి బకాయి ఉన్న 50 వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ మైనింగ్‌ను రద్దు చేసి, ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను పెంచుతూ సింగరేణి ఉనికిని దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలో చేపట్టిన బొగ్గుబాయి కార్యక్రమంలో భాగంగా.. కాసిపేట మైన్-1ను ఆమె సందర్శించారు. నేరుగా గనిలోకి వెళ్లి కార్మికులతో మాట్లాడి, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న కష్టాలను, సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కాసిపేట నుంచే వారం రోజుల పాటు సాగనున్న ఈ 'బాయి బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా అవతరించిన టిఆర్ఎస్ కు సింగరేణి బిడ్డల ఆశీర్వాదం కావాలని ఆమె కోరారు. వారసత్వ ఉద్యోగాల్లో సింగరేణి కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసమే.. టీఆర్ఎస్, హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) కలిసి పని చేస్తున్నాయని చెప్పారు. పాలసీలు రూపొందించాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంతే అధికారులకు వినతిపత్రాలు ఇస్తూ.. కార్మిక రంగాన్ని మభ్యపెడుతున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

# పవన్ కళ్యాణ్‌ను ఆడిస్తున్న బిజెపి

(మొదటి పేజీ తరువాయి)

పవన్ కళ్యాణ్ వ్యతిరేకిస్తూ మాట్లాడటం కొత్తేమీ కాదని, గతంలోనూ మోడీతో సహా బీజేపీ నేతలు ఇదే తరహాలో తెలంగాణను అవమానించారని గుర్తుచేశారు. ఎంతో మంది యువకులు ప్రాణత్యాగం చేస్తే, తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని సాకారం చేశారని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారు? ఏ సినిమాలో నటిస్తున్నారు? అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడమంటే సినిమాల్లో డైలాగులు చెప్పినంత సులువు కాదని.. నెహ్రూ, గాంధీ కుటుంబాల త్యాగాల చరిత్రను పవన్ శ్రద్ధగా చదువుకుంటే మంచిదని హితవు పలికారు. ప్రధాని మోడీ ఇవాళ రాకెట్ల ముందు నిలబడి ఫోటోలు దిగుతున్నారంటే, ఆ అంతరిక్ష రంగానికి పునాది వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తుంచుకోవాలన్నారు. పవన్ కళ్యాణ్ చాలా పెద్ద హీరో కావడానికి తెలంగాణ ప్రజలు కూడా కారణమని, ఇక్కడి ప్రేక్షకులు చూడబట్టే ఆయన సినిమాలు ఆడాయనే విషయాన్ని మరువరాదని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్‌కు అక్కడ చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని, వాటిపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో ఇంకా చాలా నేర్చుకోవాల్సి ఉంది. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదు, ఆ విషయంలో ఆయన చాలా చిన్నవాడు. అధికారం ఉందని తెలంగాణ గురించి ఎలా పడితే అలా మాట్లాడితే చూస్తూ ఊరుకోం' అని హెచ్చరించారు. రెండు రాష్ట్రాలు విడిపోయినా అన్నదమ్ములుగా కలిసి ఉండాలని తాము కోరుకుంటున్నామని, కానీ తెలంగాణలో రాజకీయ లబ్ధి కోసం ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడటం సరికాదని మహేష్ గౌడ్ అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పాలన సాగుతోందని.. ఏపీ సైతం మన వైపు చూసేలా ఇక్కడ పరిపాలన ఉందన్నారు. అయితే, తెలంగాణను కించపరుస్తూ పవన్ కళ్యాణ్ ఇంతలా మాట్లాడుతున్నా.. బీఆర్ఎస్ నేతలు ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. వీరి మౌనం వెనుక బీజేపీ, బీఆర్ఎస్, పవన్ కళ్యాణ్ మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందం స్పష్టంగా అర్థమవుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు.

# అమెరికా మిస్సోరిలో కుప్పకూలిన విమానం

## - ప్రమాదంలో 12 మంది దుర్మరణం



**వాషింగ్టన్,జూన్ 15 :**అమెరికాలోని మిస్సోరీ రాష్ట్రంలో ఓ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న 12 మంది చనిపోయారు. స్కైడైవింగ్ చేసే వారిని తీసుకెళు తుండగా బట్లర్ మెమోరియల్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఈదుర్ఘటన జరిగింది. ప్లేన్ టేకాఫ్ అయిన తర్వాత రన్‌వేకు సుమారు 300 గజాల దూరంలో క్రాష్ అయింది. చనిపోయిన వారిలో 11 మంది స్కైడైవర్లు, ఒక పైలట్ ఉన్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఇరాన్, అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది: ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఆదివారం ప్రకటించారు. ఈ చారిత్రాత్మక ఒప్పందంపై వచ్చే శుక్రవారం (జూన్ 19) స్విట్జర్లాండ్‌లో ఇరు దేశాలు అధికారికంగా సంతకాలు చేయనున్నాయి. పాకిస్థాన్, ఖతార్, సౌదీ అరేబియా, టర్కీ దేశాలు ఈ శాంతి చర్చలలో కీలక మధ్యవర్తులుగా వ్యవహరించాయి. ఈ దౌత్యపరమైన ముందడుగును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతా ద్వారా ధ్రువీకరించారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు!" అని ఆయన పోస్ట్ చేశారు. అంతేకాకుండా, హర్మూజ్ జలసంధిపై ఉన్న అమెరికా నౌకాదళ దిగ్బంధనాన్ని తక్షణమే తొలగిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్.. వాణిజ్య నౌకల రాకపోకలకు జలసంధిని తిరిగి తెరుస్తున్నట్లు స్పష్టం చేశారు. "ప్రపంచ దేశాల నౌకలు.. మీ ఇంజన్లను స్టార్ట్ చేయండి. చమురును ప్రవహించనివ్వండి!" అంటూ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెం గరీబాబాది కూడా ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ద్వారా ఈ ఒప్పందాన్ని, జూన్ 19 స్విట్జర్లాండ్ షెడ్యూల్‌ను అధికారికంగా ధ్రువీకరించారు.

# కేరళలో నిపా వైరస్ కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

చర్యలను చేపట్టింది. ఇరు రాష్ట్రాల మధ్య నిరంతరాయంగా జరిగే రాకపోకల దృష్ట్యా ముందు జాగ్రత్తగా సరిహద్దులను అప్రమత్తం చేసినట్లు అధికారులు తెలిపారు. నీలగిరి జిల్లా కలెక్టర్ లక్ష్మి భవ్య తన్నేరు ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ సిబ్బంది రంగంలోకి దిగారు. తాళూర్, నాడుగని, నంబియార్‌కున్ను, సోలాడి, పట్టవాయల్ వంటి కీలక సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక వైద్య బృందాలను మోహరించారు. కేరళ నుంచి వచ్చే ప్రయాణికులు, పర్యాటకులలో నిపా వైరస్ లక్షణాలు ఉన్నాయా.. లేదా..? అని నిశితంగా స్క్రీనింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా వ్యాపార, ఉపాధి నిమిత్తం ప్రతిరోజూ కేరళకు వెళ్లి వచ్చే సరిహద్దు గ్రామాల ప్రజలు, వలస కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రైవేట్ ఆస్పత్రులను యంత్రాంగం అప్రమత్తం చేసింది. నిపా వైరస్ లక్షణాలతో కూడిన ఏ ఒక్క అనుమానిత కేసు వచ్చినా వెంటనే ఆరోగ్య శాఖకు సమాచారం అందించాలని వైద్య సంస్థలకు ఆదేశాలు జారీ అయ్యాయి. కేరళ నుంచి వచ్చే వారికి జ్వరం లేదా శ్వాసకోశ సమస్యలు ఉంటే స్వచ్ఛందంగా వైద్య సహాయం తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో ఇప్పటివరకు ఎలాంటి నిపా వైరస్ ముప్పు నిర్ధారణ కాలేదని, ఈ చర్యలన్నీ కేవలం ముందస్తు జాగ్రత్తలు మాత్రమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని ఆమె కోరారు. కేరళలో మారుతున్న పరిస్థితులను తాము నిరంతరం సమీక్షిస్తున్నామని, జిల్లా యంత్రాంగం ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధతతో ఉందని తెలిపారు.

# శ్రీశైలంలో కిషన్ రెడ్డి దంపతులు

**శ్రీశైలం,జూన్ 15 :**శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను సోమవారం ఉదయం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ మహాద్వారం వద్ద దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. కిషన్ రెడ్డి దంపతులు శ్రీ స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అర్చకులు వేద ఆశీర్వచనాలు పలుకగా, ఈవో స్వామి వార్ల శేష వస్త్రాలు, ప్రసాదాలను బహూకరించారు.

# తెలంగాణ ఉద్యమం నాలో స్ఫూర్తి నింపింది

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నిరాకరించిన విషయాన్ని మరోసారి ప్రస్తావించారు. అమరులకు నివాళులు అర్పించడానికి పర్మిషన్ కావాలా అంటూ కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అగౌరవపరుస్తుంది. ఇది నా నేల కాదా ? నా దేశం కాదా? అంటూ నిలదీశారు. క్రిమినల్ పార్టీలతో పోరాటామని స్పష్టం చేశారు. పార్టీ ప్రయోజనాల కంటే దేశ సమగ్రతకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు జనసేన ఏనాడు అడ్డు చెప్పలేదని, ఏపీని విభజించిన తీరును మాత్రం వ్యతిరేకించానని వెల్లడించారు.

లక్ష మంది సభ్యత్వంతో ప్రారంభమైన పార్టీ నేడు 20 లక్షల కు పైగా సభ్యత్వాలు వచ్చాయని వివరించారు. దేశ స్ఫూర్తిని ప్రతితరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జాతీయవాదాన్ని అర్థం చేసుకోవాలంటే ఢిల్లీ కేంద్రంగానే మాట్లాడాలని పేర్కొన్నారు.

# తెలంగాణలో 18 నుంచి భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వారికి మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలపై నిరంతర నిఘా అవసరమని వారికి స్పష్టం చేశారు. విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల తీవ్రత పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఉన్నతాధికారులకు తెలిపారు. ప్రజల ప్రాణాలతోపాటు వారి ఆస్తుల రక్షణెళి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో ప్రజలకు చేరువయ్యాం

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పటికప్పుడు ప్రజలకు తాము చేసిన మంచి పనులు చెప్పుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ స్థాయిల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ను నమోదు చేయాలని, గ్రామాల్లో వచ్చిన సమస్యలను కూడా ఆయా శాఖలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, చేసిన శంకుస్థాపనలు, ఆస్తుల వివరాలన్నీ నమోదు చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 16 నుంచి జూన్ 12 వరకు చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. 9 రోజుల పాటు రాష్ట్రమంతటా జరిగిన కార్యక్రమాలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా చేపట్టిన కార్యక్రమాలు, వాటి ద్వారా వచ్చిన ఫలితాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా అన్ని విభాగాలు తాము జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు చేపట్టిన కార్యక్రమాల వివరాల నివేదికలను సమర్పించాయి. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో చురుగ్గా పాల్గొన్న విభాగాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రధాన కార్యదర్శుల నుంచి జిల్లా కలెక్టర్ వరకు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతినెలా క్షేత్రస్థాయికి వెళ్లాలని గతంలోనే ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లని అధికారులు, జిల్లా కలెక్టర్లపై తనకు నివేదిక ఇవ్వాలని చీఫ్ సెక్రటరీని సీఎం ఆదేశించారు. వారిపై క్రమశిక్షణా ఉల్లంఘన చర్యలు ఎందుకు తీసుకోకూడదో.. వెంటనే వివరణ కోరాలని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించని అధికారులను ఉపేక్షించవద్దని హెచ్చరించారు.

ఇప్పటికీ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలుంటే.. వెంటనే ఆ జాబితాను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ అధికారులను సీఎం ఆదేశించారు. అక్కడ కొత్తగా గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలను కూడా చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యా, వైద్య విభాగాల్లో అన్ని స్థాయిల్లో ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలల నుంచి కాలేజీల వరకు, పీహెచ్ సీ నుంచి ఉస్మానియా, గాంధీ ఆసుపత్రి వరకు ఉద్యోగులందరికీ ఇదే అటెండన్స్ విధానం పాటించాలన్నారు. రాష్ట్రస్థాయిలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించినట్లే.. జిల్లాల వారీగా వెంటనే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై వెంటనే

జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..
TGTEL/25/A1132

# ధనలక్ష్మి ఆధ్వర్యంలో రూబిక్స్ క్యూబ్ కంపిటేషన్

- ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల ప్రీతమ్
- పోతన హిమజ టీచర్ గిన్నిస్ బుక్ ఆఫ్ ద వరల్డ్ రికార్డ్స్
- సహకరించిన శ్రీనివాస్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు




**శేరిలింగంపల్లి జూన్ 15 (జనం వార్త)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లోని డివైన్ హోమ్స్ క్లబ్ లో సుమారు 70 మంది విద్యార్థులతో కలిసి రూబిక్స్ క్యూబ్ కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ రూబిక్స్‌క్యూబ్ లాంటి పోటీలో విద్యా ర్థులు సమయస్ఫూర్తి సమస్య పరిష్కారా నైపుణ్యం సహనం ఆత్మవిశ్వాసాన్ని పెంపొంది స్తాయని అన్నారు. చదువుతో పాటు ఇలాంటి మేధావులు కార్యక్ర మంలో చురుకుగా పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థి ఎంతో చురుకుగా పోటీలో పాల్గొనడం జరిగింది, చూస్తూ ఉండగా సెకండ్లలో క్యూబిక్ గేమ్ ని గెలుపొందడం ఎంతో మందికి ఆశ్చర్యం పరిచింది. ఇంత చిన్న వయసులోనే పిల్లలకి రూబిక్స్ క్యూబ్ గేమ్ నేర్పించడంలో హిమజ ఎంతో శ్రద్ధ పెట్టి నేరిపించిందో పిల్లని చూస్తేనే తెలుస్తుంది వాళ్ళ ఆడే ఆట తీరుని. ఇలాగే పెద్దల సపోర్ట్ ఉంటే తను ఇంకో ఎన్నో విజయాలు మన దేశానికి తీసుకొస్తాదని వాళ్ళ తల్లిదండ్రులు తోటి విద్యార్థుల తల్లిదండ్రులు కూడా చెప్పుకొచ్చారు.



ఈ కార్యక్రమంలో మిరియాల ప్రీతం ప్రత్యేకంగా అభినందించారు, పోటీలో అనంతరం విజేతలకు మిరియాల ప్రీతమ్ చేతుల మీదుగా ట్రోఫీలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందనలు తెలియజేస్తున్నాము అని తెలిపారు.

## రోడ్డు సమస్యపై
# ప్రజావాణిలో వినతిపత్రం



### బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ

**ఘట్కేసర్,జూన్ 15(జనంవార్త)**

ప్రజా సమస్యలపై భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని కిసాన్ మోర్చా మేడ్చల్ రూలర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిచేలిమి కృష్ణ అన్నారు. బోగారం నుండి రాంపల్లి వరకు రోడ్డు మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని ఘట్కేసర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహి ంచే ప్రజావాణిలో కొలిచేలిమి కృష్ణ ఆధ్వ ర్యంలో డిప్యూటీ కమిషనర్ వాణిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ బోగారం-రాంపల్లి రోడ్డు గుంతలమయంగా మారి ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, వికలాంగులు, వృద్ధులు ఈ మార్గంలో ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లారు. అంబులెన్స్,స్కూల్ బస్సులు గ్రామం లోనికి రావాలంటే చుక్కలు కనబడుతున్నాయని అన్నారు. బోగారం, కరీంగూడ నుండి చర్లపల్లి,మల్లపురం కంపెనీలో ఉద్యోగానికి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## తాగునీటి సంప్,రిజర్వాయర్ నిర్మించాలని
# ముఖ్యమంత్రి కి వినతి

**కూకట్ పల్లి, జూన్ 15,( జనం వార్త )**

కేపిహెచ్ బి కాలనీ 15 వ ఫేస్ లో మంచి నీటిసంప్, రిజర్వాయర్ నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి సోమవారం కేపిహెచ్ బి కాలనీ 15 వ ఫేస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర సిపిఐ నాయకులు శివప్రసాద్ ముఖ్యమంత్రి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అల్పాదాయ వర్గాల కోసం ఏర్పాటు చేయబడ్డ హౌసింగ్ బోర్డ్ సంస్థ కూకట్పల్లి లోని 15వ ఫేస్ ను 2021లో ఫైనల్ లేఅవుట్ లో గా నిర్ణయించి 941 మంది లబ్ది దారులకు ప్లాట్లు కేటాయించారు. ఈ లేఔట్ లబ్ధిదారులకు మౌలిక వసతుల ఏర్పాటులో భాగంగా మంచినీటి సౌకర్యం కొరకు హౌసింగ్ బోర్డ్ అధికారులు ఒక ఎకరం స్థలం కేటాయించారు. లబ్ధిదారుల ద్వారా మంచినీటి సంపు నిర్మాణం కోసం సేకరించిన రూ. 2 కోట్ల రూపాయలు, ఎకరం స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు జలమండలి అధికారులకు 2001 సంవత్సరంలోనే జలమండలి అధికారులకు అప్పగించారు. 25 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటి వరకు జలమండలి అధికారులు స్పందించకుండా సంపు, రిజర్వాయర్ లను నిర్మించకుండా15 వ ఫేస్ లబ్ధిదారులకు నీటి కటకట సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారుతున్న 15వ పేస్ లబ్ధిదారుల దాహం తీరటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 25 సంవత్సరాలుగా ఎన్నోసార్లు జలమండలి అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ పట్టించుకోలేదని అన్నారు. మా ఆవేదనను సిపిఐ రాష్ట్ర శాసన సభాపక్ష నాయకుడు సాంబశివరావు కు మొరపెట్టుకుంటే ఈ సమస్య పరిష్కరించాలంటూ ముఖ్యమంత్రిని లేక ద్వారా కోరారన్నారు. ఇప్పటికైనా జలమండలి హౌసింగ్ బోర్డ్ అధికారులు స్పందించి సంపు, రిజర్వాయర్ నిర్మించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో 15వ ఫేస్ లబ్ధిదారులందరి తో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# గద్వాల విజయలక్ష్మి సోదరి అదృశ్యం.. పీఎస్‌లో మిస్సింగ్ కేసు నమోదు, ముగ్గురిపై అనుమానం

**హైదరాబాద్ :** ఒక సంచలన మిస్సింగ్ కేసు వెలుగులోకి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్, హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సొంత సోదరి నమ్రత అదృశ్యమయ్యారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లోని కమాన్ పరిసర ప్రాంతంలో నివసించే గద్వాల్ విజయలక్ష్మి సోదరి కె.నమ్రత (57) ఈ నెల 4న ఉదయం 10 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఒంటరిగా బయటకు వెళ్లారు. అయితే.. రోజులు గడుస్తున్నా ఆమె తిరిగి ఇంటికి రాకపోవడం, బంధుమిత్రుల ఇళ్లల్లో వెతికినా ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. దీంతో గద్వాల విజయలక్ష్మి స్వయంగా బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. గద్వాల్ విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదులో కొన్ని సంచలన విషయాలను ప్రస్తావించారు. తన సోదరి నమ్రత అదృశ్యం వెనుక కొందరు వ్యక్తుల ప్రమేయం ఉండి ఉండవచ్చని ఆమె



అనుమానం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సతీష్, సత్యనారాయణ, కుమారి అనే ముగ్గురు వ్యక్తులపై తనకు అనుమానాలు ఉన్నాయన్నారు. వారిని విచారిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని విజయలక్ష్మి తన ఫిర్యాదులో ప్రత్యేకంగా పేర్కొన్నట్లు తెలుస్తోంది.

ఈ ఫిర్యాదు ఆధారంగా బంజారాహిల్స్ పోలీసులు ప్రాథమికంగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న ముగ్గురు అనుమానితుల వివరాలను సేకరించడంతో పాటు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారు. నమ్రత ఆచూకీ కనుగొనేందుకు బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఈ కేసు మిస్సింగ్ ద్వారా ఒక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. సాధారణంగా రాజకీయాల్లోనూ, పబ్లిక్ లైఫ్‌లోనూ సీనియర్ నేత కె. కేశవరావు గారికి ముగ్గురు పిల్లలేనని అందరూ భావిస్తుంటారు. కానీ, కె. నమ్రత కేశవరావు గారికి మరో కుమార్తె. ఆమె మొదటి నుంచి రాజకీయాలకు, మీడియాకు పూర్తిగా దూరంగా ఉంటూ కేవలం వ్యక్తిగత జీవితానికే పరిమితమయ్యారు. ఇప్పుడు ఈ మిస్సింగ్ కేసు విషయమై గద్వాల విజయలక్ష్మి స్వయంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతోనే నమ్రత ఆమెకు సొంత సోదరి అనే విషయం అందరికీ తెలిసింది. ఇక కేశవరావు కుమారుడు కె. విప్లవ్ కుమార్ గతంలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (చైర్మన్‌గా పనిచేశారు. కె. వెంకటేశ్వర రావు ఈయన మరొక కుమారుడు. ఇదిలా ఉండగా.. ఉన్నత స్థాయి రాజకీయ కుటుంబానికి చెందిన మహిళ మిస్సింగ్ కావటం సంచనలంగా మారింది. ఈ కేసును పోలీసులు సవాల్‌గా తీసుకొని అన్ని కోణాల్లోనూ దర్యాప్తు జరుపుతున్నారు. ఆమె చివరి సారిగా ఎవరితో మాట్లాడింది? మొబైల్ సిగ్నల్స్ ఎక్కడ చూపిస్తున్నాయి? అనే సాంకేతిక ఆధారాలను కూడా విశ్లేషిస్తున్నారు. త్వరలోనే ఆమె ఆచూకీ కనిపెడతామని పోలీసులు చెబుతున్నారు.

# బెంచ్‌మార్క్' ధరల కంటే అంచనా వ్యయం ఎందుకు పెరిగింది : మెట్రో రెండో దశపై కేంద్రం సందేహాలు

**హైదరాబాద్ :** మెట్రో రైలు రెండో దశపై కేంద్ర ప్రభుత్వం అడిగిన సందేహాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర వివరణలు పంపింది. కారిడార్ల వారీగా సమాధానాలు ఇస్తూ మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ తాజాగా లేఖ పంపింది. సత్వరం మెట్రో విస్తరణకు అనుమతులు మంజూరు చేయాలని కేంద్రాన్ని మరో సారి కోరింది. ఎల్అండ్‌టీ కంపెనీ నుంచి మెట్రోరైలు మొదటి దశ స్వాధీనం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రెండో దశ ఇలా, దీ కారిడార్లలో మార్పులు చేసి కేంద్రానికి పంపించింది. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కోరినట్లు ఫ్యూచర్ సిటీ మెట్రోరైలు కారిడార్‌ను రెండో దశ నుంచి రాష్ట్ర ప్రభుత్వం తేసేసింది. దానిని మూడో దశకు మార్చింది. ప్రస్తుతానికి రెండో దశలో ఏడు కారిడార్ల పాజెక్టు సమగ్ర వివరాలను మాత్రమే కేంద్రానికి పంపింది. వీటిని పరిశీలించిన కమిటీ మెట్రో బెంచ్‌మార్క్ ధరల కంటే ప్రతిపాదిత నిర్మాణ వ్యయం ఎక్కువగా ఉండటంపై పలు సందేహాలను వ్యక్తం చేసింది. ఎక్కువగా పాతబస్తీలో నిర్మించబోయే మెట్రోరైలు కారిడార్‌పై ప్రశ్నలు



అడిగింది. ఇక్కడ ఎందుకు ఎక్కువ ఖర్చు అవుతుందని సందేహం వ్యక్తం చేసింది. ఆ వ్యయాన్ని సమర్థిస్తూ సంబంధిత కారణాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వివరించింది. నెట్‌వర్క్ అంతటా ఆదాయం : మెట్రోరైలు పాలసీ, మార్గదర్శకాల ప్రకారం మెట్రో ప్రాజెక్టుల ఎకనామిక్ ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్(ఈఐఆర్ఆర్) కనీసం 14 శాతందా ఉండాలని నిబంధన ఉంది. ట్రాఫిక్ రద్దీ తగ్గడం, వాహనాను నుంచి కర్బన ఉద్గారాల తగ్గింపు, ప్రయాణ సమయం ఆదా, రహదారి ప్రమాదాల నివారణ వంటి సానుకూల ప్రయోజనాల ఆధారంగా ఈఐఆర్ఆర్‌ను లెక్కగడతారు. హైదరాబాద్ మెట్రో రెండో దశలోని ఏడు కారిడార్లు ఈ పరిమితిని మించే 14 నుంచి దాదాపు 20 శాతం వరకు ఈఐఆర్ఆర్‌ను కలిగి ఉన్నాయి. రెండో దశలోని ఏడు కారిడార్లలో నాలుగు నేరుగా మొదటి దశ కారిడార్లకు పొడిగింపుగా(కొనసాగింపుగా) ఉన్నాయి. ఈ కనెక్టివిటీతో ప్రయాణికుల సంఖ్య పెరగడమే కాకుండా ఎఅంతటా ఆదాయం : మెట్రోరైలు పాలసీ, ెుత్తం నెట్‌వర్క్ అంతటా అధిక ఆదాయం లభిస్తుందని అంచనా వేశామని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం వివరించింది. సిగ్నలింగ్‌లో అదనపు ఖర్చులు : మెట్రో మొదటి దశలో ఉపయోగిస్తున్న థేల్స్ (ప్రస్తుతం హిటాచీ) సీబీటీసీ సిస్టంనే రెండో దశలోని పొడిగింపు కారిడార్లలో ఉపయోగించాల్సి ఉంటుంది. వారిచ్చే సాఫ్ట్‌వేర్‌పై ఆధారపడాల్సి రావడంతో సిగ్నలింగ్‌లో 50 శాతం, టెలికాంలో 25 శాతం అదనపు వ్యయాలను పరిగణనలోకి తీసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వివరించింది. టెక్నాలజీ వ్యయాల సమర్థనప్రధాన జంక్షన్లు, యుటిలిటీ కారిడార్ల వద్ద మెట్రో నిర్మాణానికి ప్రత్యేక స్పాన్‌లు అవసరం. ఈ కారణంగా వయాడక్ట్ ఖర్చులో 5 శాతం అదనంగా కేటాయించామని రిపోర్టులో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబీ)ల కారణంగానూ వ్యయం పెరిగింది. ఆరాంఘర్, శంషాబాద్, సుచిత్ర జంక్షన్, లోతుకుంట, అల్వాల్‌లలో ఒక్కో ఆర్వోబీ నిర్మాణానికి మెట్రో మొదటి దశ అనుభవంతో ఒక్కోదానికి రూ. 25 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అత్యవసర పరిస్థితుల్లో మెట్రో రైళ్లను నిలిపేందుకు, రద్దీ వేళల్లో రైళ్ల నిర్వహణ సౌలభ్యం కోసం జేబీఎస్-మేడ్చల్, జేబీఎస్-శామీర్‌పేట, నాగోల్ - శంషాబాద్ ఎయిర్?పోర్టు కారిడార్లలో అదనపు పాకెట్ ట్రాక్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి. చాంద్రాయణగుట్ట వద్ద మెట్రో ం 620 మీటర్ల రివర్సల్ ట్రాక్‌ను సైతం ప్రతిపా

# ఎంఎంటీఎస్ విస్తరణలో పరిహారంపై బీబీనగర్ వాసుల ఆందోళన

**బీబీనగర్, జూన్ 15 :** బీబీనగర్ పట్టణ కేంద్రంలో ప్రతిపాదిత ఎంఎంటీఎస్ విస్తరణ పనుల కోసం ఇళ్లు, నివాస ప్లాట్లు కోల్పోతున్న బాధితుల్లో ఆందోళన నెలకొంది. తమ ఆస్తులకు ఎంత పరిహారం చెల్లిస్తారనే విషయాన్ని స్పష్టంగా వెల్లడించకుండా సర్వేలు నిర్వహిస్తుండడంపై ఆందోళన రేకెత్తుతున్నది. ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని, బహిరంగ మార్కెట్ రేట్ ఇవ్వాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. పరిహారంపై సందిగ్ధం ఎంఎంటీఎస్ -- 2 ప్రాజెక్ట్ రాయగిరి వరకు విస్తరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా ప్రత్యేకంగా రైల్వే ట్రాక్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ క్రమంలోనే బీబీనగర్ లో భూములు, ప్లాట్లు కోల్పోవాల్సి వస్తున్నది. ఇప్పటికే అధికారులు సర్వేలు నిర్వహించి వివరాలు సేకరించినప్పటికీ, బాధితులకు ఎలాంటి అధికారిక సమాచారం అందించలేదని స్థానికులు చెబుతున్నారు. ప్రజాప్రయోజనాల కోసం చేపట్టే అభివృద్ధి పనులకు తమకు ఎలాంటి



అభ్యంతరం లేదని, అయితే మొత్తం ప్రక్రియ పారదర్శకంగా జరగాలని కోరుతున్నారు. అసలు ఏమేమి ఆస్తులు తీసుకుంటున్నారు..? కోల్పోతున్న ఆస్తులకు ఏ చట్టంప్రకారం..? ఎంత పరిహారం ఇస్తారు..? అనే వివరాలపై ఇప్పటి వరకు అధికారులు స్పష్టత ఇవ్వడం లేదని నిర్వాసితులు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ చక్కెర్లుఎంఎంటీఎస్ విస్తరణతో పట్టణ అభివృద్ధి, రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని ఆశిస్తున్నప్పటికీ, తమ ఆస్తులు కోల్పోతున్న కుటుంబాల్లో భవిష్యత్‌పై అనిశ్చితి నెలకొంది.


# గోల్కొండలో సంచలనం సృష్టించిన హత్య కేసును ఛేదించిన పోలీసులు

**హైదరాబాద్, జూన్15:** నగరంలోని గోల్కొండలో సంచలనం సృష్టించిన హత్య కేసును పాతబస్తీ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సహా నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరు పరిచారు. వారికి కోర్టు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది. ప్రేమ వివాహమే ఈ హత్యకు ప్రధాన కారణమని పోలీసులు వెల్లడించారు. 2025, జనవరిలో రుక్సార్ బేగంను మసూద్ చాంది ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ వివాహాన్ని రుక్సార్ సోదరుడు జాహెద్ తీవ్రంగా వ్యతిరేకించాడు. ఈ నేపథ్యంలో వారితో అతడు తరచూ ఘర్షణకు దిగేవాడు. జూన్ 12వ తేదీన సోదరి నివాసానికి తన బంధువులతో కలిసి వెళ్లి మసూద్‌పై జాహెద్ దాడి చేశాడు. ఇనుప రాడ్లు, కత్తులతో బలంగా దాడి చేయడంతో మసూద్ అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే ఈ దాడిని మసూద్ తండ్రి షేక్ ఇస్మాయిల్ అడ్డుకోబోయాడు. దాంతో ఆయన కూడా తీవ్రంగా గాయపడ్డాడు.




# 8 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిరక్షించండి.. హైదరాబాద్ కలెక్టర్‌కు బీఆర్ఎస్ నాయకుల విజ్ఞప్తి

**హైదరాబాద్ :** కంటోన్మెంట్ తిరుమలగిరి మండలం తొకట్ట సర్వే నంబర్ 157/1లో ఉన్న 8 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ తోపాటు పార్టీ నేతలు ఈ రోజు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాను కలిసి సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం మన్నె క్రిశాంక్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ భూమి చారిత్రాత్మకంగా 'పోరంబోకు సర్కారీ' ప్రభుత్వ భూమిగా గుర్తించబడిందని, 1955 నుండి ఉన్న రికార్డులు, 1975-76 భూ ఆక్రమణ చట్టం కింద జరిగిన చర్యలు, అలాగే పలు న్యాయపరమైన విచారణలు ప్రభుత్వ హక్కులను నిరంతరం సమర్థించాయన్నారు. 8 ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించబడింది. దశాబ్దాలుగా న్యాయపరమైన, పరిపాలనా ప్రక్రియలకు



లోబడి ఉందన్నారు మన్నె క్రిషాంక్. ఈ భూమిపై ప్రైవేట్ వ్యక్తుల హక్కుల వాదనలను కోర్టులు , రెవెన్యూ అధికారులు పలుమార్లు తిరస్కరించారు. 2025లో కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే గణేష్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇదే భూమిలో 6000 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనలో ఈ భూమిని ప్రభుత్వ భూమిగా పరిగణించారు. అయితే ప్రస్తుతం ఈ భూమి ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లినట్లు, చుట్టూ ప్రహరీ నిర్మించబడినట్లు సమాచారం రావడంతో స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. దాపు రూ. 800 కోట్ల విలువైన ప్రజా ఆస్తి, ప్రభుత్వ హక్కులు పదేపదే గుర్తించబడినప్పటికీ, ఎలా ప్రైవేట్ ఆధీనంలోకి వెళ్లిందని ప్రశ్నించారు. రెవెన్యూ, సర్వే, న్యాయ శా ఖలతో సంయుక్త ధృవీకరణ నిర్వహించాలని కలెక్టర్‌ను మన్నె క్రిశాంక్ కోరారు. 6000 ఇందిరమ్మ ఇళ్ల కోసం కంటోన్మెంట్‌లో రూ. 800 కోట్ల విలువైన 8 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని హైదరాబాద్ కలెక్టర్‌ను కోరిన బీఆర్ఎస్ నాయకులు

జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..
TGTEL/25/A1132

# నేలవిడిచి సాము చేస్తున్న ప్రాంతీయ పార్టీలు !

కాంగ్రెస్ నుంచి విడివడి ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు అన్నీ మళ్లీ కాంగ్రెస్‌లో విలీనం కావాలని, అప్పుడే బిజెపి వ్యతిరేక పోరాటం బలోపేతం అవుతుందని శివసేన ఎంపి సంజయ్ రౌత్ ఈ మధ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. తృణమూల్ కాంగ్రెస్, శరద్ పవార్ పార్టీలను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన ఎందుకు అన్నారో కానీ, బిజెపిని దెబ్బతీయాలంటే కాంగ్రెస్ బలోపేతం కావాలన్న ఉద్దేశ్యంతో అలా అని వుంటారు. రెండు పార్టీల వ్యవస్థ ఉండివుంటే ఇలాంటిదే జరుగుతుంది. ఇష్టమున్న పార్టీలు ఆ రెండు పార్టీల్లో చేరుతాయి. అది బిజెపి లేదా కాంగ్రెస్ కావచ్చు. కానీ భారత ప్రజాస్వామ్యంలో ప్రాంతాయ పార్టీల పాత్రను తక్కువగా అంచనావేయలేం. ఒకప్పుడు కాంగ్రెస్ ఏకఛత్రాధిపత్యంగా, నిరంకుశంగా చేస్తున్న పాలనకు వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలు పుట్టుకురావడం చూశాం. కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడి, దేశంలో కమ్యూనిజం అంతం కావడంతో ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు కొన్ని ప్రాంతీయ పార్టలు తమ ప్రభావం చూపుతున్నాయి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ నిరంకుశ పాలనపై ఎన్టీఆర్ తిరుగుబాటు చేశారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడి ఇప్పటికీ బలంగా నిలిచింది. ఇటీవల తమిళనాడులో ద్రవిడ పార్టీలపై యుద్ధం ప్రకటించిన టివికె పార్టీ ఏకంగా అధికారంలోకి వచ్చింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రాంతీయ పార్టీలు ఇప్పుడు మనుగడ సాగిస్తున్నాయి. ఆయా పార్టీలు కాంగ్రెస్‌లో విలీనం అయితే జరిగేది కాంగ్రెస్ బలోపేతం మాత్రమే. కాంగ్రెస్ దేశంలో కుటుంబ పాలన సాగిస్తున్న పార్టీ. అక్కడ సోనియా, రాహుల్, ప్రియాంకల పెత్తనం తప్ప ఇతరులకు అఇకారం ఉండదు. పేరుకే ఖర్గే జాతీయ పార్టీ అధ్యక్షుడు. ఆయన మాట కూడా చెట్టుబాటు కాదు. అలాంటి పార్టీలో ప్రాంతీయ పార్టీల విలీనం కావాలన్న ఆలోచన సరికాదు. దీంతో ఎలాంటి రాజకీయ ప్రయోజనం ఉండదు. అందువల్ల సంజయ్ రౌత్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం లేదు. ఇకపోతే కాంగ్రెస్ ముక్త భారత్ పిలుపునిచ్చిన మోడీ కూడా కాంగ్రెస్‌ను ఏమీ చేయలేక పోయారు. ఆయా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను కూడా బిజెపి ఏమీ చేయలేకపోతున్నది. దేశంలో ప్రజల ఆదరణ ఉన్నంత వరకు ఏ పార్టీ అయినా ఉంటుంది. బెంగాల్‌ను తీసుకుంటే ప్రాంతీయ పార్టీగా తృణమూల్ విఫలం అయ్యింది. ఒక ఆడబిడ్డ చేతిలో దేశ భద్రతకు భంగం ఏర్పడింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఓడిపోయిన కొద్దిరోజులకే చిన్నాభిన్నం అవుతోంది. ఇది స్వయంకృతంగా చూడాలి. అంతమాత్రాన కాంగ్రెస్‌లో విలీనం అయితే, భ్రష్టత్వం కాంగ్రెస్‌కు కూడా అంటుకుంటుంది. ఇకపోతే ఇండియా కూటమిలో ఉన్న పార్టీలు బలమైన వాణిని వినిపించడం లేదు. అందుకే ఎన్‌డిఎ వైఫల్యాలపై గట్టిగా పోరాడ లేకపోతున్నాయి. అధికారమే లక్ష్యంగా అన్ని పార్టీలు రాజకీయాలు నడుపుతున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచన చేయడం లేదు. దళితుల గురించి అన్ని పార్టీలు గొప్పలు చెబుతున్నా ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ పూర్తికాలం ముఖ్యమంత్రి అయిన దాఖలాలు లేవు. బెంగాల్లో గతంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ పరిపాలించినా అవకాశం దళితులకు దక్కలేదు. తమిళనాడులో డీఎంకే అధికారం కోల్పోయినప్పటికీ మరో ప్రాంతీయ పార్టీ అధికారం చేపట్టింది. కేరళలో అధికారం కోల్పోయాక ఇప్పుడు దేశంలో కమ్యూనిస్టు పార్టీలు క్రమంగా కనుమరుగయ్యే స్థితి కనబడు తున్నది. బిహార్‌లో ఆర్జేడీది అదే పరిస్థితి. ఒడిశాలో కూడా నవీన్ పట్నాయక్ బిజూ జనతాదళ్ అదే బాటలో ఉంది. ప్రాంతీయ పార్టీలు ప్రజల్లో బలంగా లేకపోవడం స్వార్థ చింతనతో పాలన చేయడం, ప్రజల ఆకాంక్షలను పట్టించుకోక పోవడం వంటి కారణాలతో కనుమరుగు అవుతున్నాయి. ఉమ్మడి ఎపిలో, ఇప్పుడు విభజిత ఎపిలోతెలుగుదేశం పార్టీ ఇంకా గట్టిగా నిలబడి ఉందంటే అందుకు ప్రజల మద్దతు కారణమని చెప్పాలి. వైఎస్ జగన్ ప్రాంతీయ పార్టీని ప్రజలు నమ్మి ఓటేస్తే ఆయన దానిని నిలబెట్టుకోలేక పోయారు. టిడిపి, ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ కూడా ఫక్తు కుటుంబ పార్టీలుగా మారాయి. అలాగే తెలంగాణలో బిఆర్‌ఎస్ కూడా కేవలం కుటుంబ పార్టీగా మారింది. ఇలాంటి పార్టీలను ప్రజలు దీర్ఘకాలం నమ్మరని గుర్తించాలి. ఈ స్థితిలో ప్రాంతీయపార్టీలు మారాలి. సమాజంలో అన్నివర్గాల ప్రజలను కలుపుకుని పోవాలి. ప్రజల ఎజెండాను తమ లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగాలి. ప్రాంతీయ పార్టీలకు జాతీయ దృక్పథం ఉండాలి. ఆయా రాష్ట్రాల్లో పాలనలో భిన్నత్వం



కనిపించాలి. అభివృద్ధిని ఆలంబనగా చేసుకుని ముందుకు సగాలి. లేకుంటే ఆయా పార్టీలను ప్రజలు విసిరి అవత పారేస్తారు. బెంగాల్లో అదే జరిగింది.

దేశంలోని ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపిలకు భిన్నంగా పాలన సాగించాలి. ఆయా రాష్ట్రాలను అభివృద్ధిలో ముందు వరసలో నిలబెట్టాలి. జాతీయ పార్టీలకన్నా ప్రాంతీయ పార్టీలే నయమని నిరూపించాలి. ఈ ప్రయత్నంలో తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పాలనలో తనదైన ముద్ర వేశారు. దళితులు,గిరిజనలు, బిసిలను రాజకీయంగా ఎంచుకుని వారిని ముందుకు నడిపించారు. ఓ రకంగా ఆయన విప్లవం సాధించారనే చెప్పాలి. అలాగే ఓటు బ్యాంక్ రాజకీయాలకు పోకుండా అభివృద్ధి రాజకీయాలను చేస్తే ప్రజలు తప్పకుండా ప్రాంతీచయ పార్టీలను ఆదరిస్తూనే ఉంటారు. ఎందుకంటే కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులకు స్వేచ్ఛ ఉండదు. జాతీయ పార్టీ కనుక ఢిల్లీ ఆదేశాలను పాటించాల్సి ఉంటుంది. ఈ విషయంలో కాంగ్రెస్ ముందున్నది. చీమచిటుక్కుమన్నా కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలకు చెప్పాల్సిందే. స్వతంత్ర నిర్ణయాలకు అక్కడ ఆస్కారం ఉండదు. ప్రాంతీయ పార్టీలు జాతీయ ప్రత్యామ్నాయంగా మారితేనే కాంగ్రెస్ , బిజెపిలకు కొంత చెక్ పడుతుంది.

# ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందం



## ట్రూత్ సోషల్ మీడియాలో ప్రకటించిన ట్రంప్

## ఒప్పందాన్ని స్వాగతించిన ప్రపంచ దేశాలు

**వాషింగ్టన్,జూన్15:** పశ్చిమాసియా ఉద్రిక్తతలకు తెర పడింది. అమెరికా–ఇరాన్ మధ్య చారిత్రక శాంతి ఒప్పందం కుదిరింది. ఈ వారం చివర్లో దీనిపై సంతకాలు జరగనున్నాయి. మూడు నెలలకు పైగా సాగిన యుద్ధం ముగిసిపోవడంతో భారత్ సహా ప్రపంచదేశాలు హర్షం వ్యక్తంచేశాయి. ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తూ.. పశ్చిమాసియాలో సుస్థిర శాంతి నెలకొనాలని ఆకాంక్షించాయి. నెలల తరబడి ఉత్కంఠ రేపిన పశ్చిమాసియా ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కుదిరిన చరిత్రాత్మక శాంతి ఒప్పందాన్ని ప్రపంచ దేశాలు ఏకగ్రీవంగా స్వాగతించాయి. ప్రాంతీయ స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, వ్యూహాత్మక హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి, అంతర్జాతీయ ఆర్థిక రంగానికి ఊరటనిచ్చేందుకు ఈ ఒప్పందం ఒక అద్భుతమైన దౌత్యపరమైన మలుపు అని ప్రపంచ దేశాల నేతలు అభివర్ణించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ఈ చారిత్రాత్మక ఒప్పందానికి పాకిస్థాన్ ప్రధానంగా మధ్యవర్తిత్వం వహించగా.. ఖతార్, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీ, ఫ్రాన్స్ దేశాలు దీనిపై హర్షం వ్యక్తం చేశాయి. ఈ ఒప్పందం పూర్తయినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' వేదికగా అధికారికంగా ప్రకటించారు. 'ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు! ప్రపంచ నౌకలారా, మీ ఇంజన్లు స్టార్ట్ చేయండి. ఆయిల్ ప్రవహించనివ్వండి!' అని ట్రంప్ ఉత్సాహంగా ట్వీట్ చేశారు. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని స్వాగతిస్తున్నాం. ఈ డీల్‌తో హర్మూజ్ జలసంధిలో ఇకపై నౌకల రవాణా నిరాటంకంగా, స్వేచ్ఛగా జరుగుతుందని ఆశిస్తున్నాం. శాంతి, ప్రాంతీయ స్థిరత్వం కోసం చేపట్టే అన్ని చర్యలకు భారత్ ఎల్లప్పుడూ మద్దతిస్తుంది. ఈ పరిణామాలను స్ఫూర్తిగా తీసుకుని ఉక్రెయిన్–రష్యా కూడా శాంతి ప్రయత్నాలు చేయాలని ఆకాంక్షిస్తున్నాం అని మంత్రిత్వ శాఖల అంతర్గత సమావేశంలో భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ వెల్లడించారు. అమెరికా–ఇరాన్ మధ్య దౌత్యపరంగా చారిత్రక డీల్ జరగడం అభినందనీయం. ఈ పరిణామాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థ పునరుజ్జీవనానికి మార్గం సుగమం చేశాయి. పశ్చిమాసియా మరింత సురక్షితంగా ఉంటుంది. ఈ ఒప్పందాన్ని కృతనిశ్చయంతో అమలుచేయడం అత్యావశ్యకం అని జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ అభిప్రాయపడ్డారు. ఇరాన్–అమెరికా డీల్ శుభపరిణామం. ఈ ఒప్పందాన్ని వీలైనంత వేగంగా అమల్లోకి తీసుకురావాలి.

హర్మూజ్ జలసంధిని త్వరగా, భేషరతుగా తెరవాలి. ఎలాంటి ఆంక్షలు, టోల్స్ లేకుండా నౌకల రవాణాను పునరుద్ధరించాలి. అప్పుడే ప్రాంతీయ స్థిరత్వం సాధించగలం. ఇరాన్ అణు, బాలిస్టిక్ క్షిపణులకు సంబంధించిన ఆందోళనలను కూడా ఈ డీల్ పరిష్కరించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ అన్నారు. ఇరాన్–అమెరికా ఒప్పందాన్ని స్వాగతిస్తున్నాం. అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో పాటు డీల్ కోసం మధ్యవర్తిత్వం చేసిన దేశాలకు అభినందనలు. ఇప్పుడు అందరి దృష్టి ఈ ఒప్పందం అమలుపైనే ఉంది. హర్మూజ్‌ను శాశ్వతంగా తెరవడంతో పాటు నౌకల భద్రతకు సంబంధించిన సాంకేతిక అంశాల్లో మద్దతిచ్చేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. సుస్థిరశాంతికే మా ప్రథమ ప్రాధాన్యం. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండొద్దన్న మా వైఖరి ఇప్పటికీ స్థిరంగా ఉందని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తెలిపారు. ఈ ఒప్పందాన్ని యావత్ ప్రపంచం కోరుకుంది. ఈ పరిణామాలు పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వానికి మార్గం సుగమం చేస్తాయని ఆశిస్తున్నా. మరికొన్ని రోజుల్లో ఈ ఒప్పందంపై సంతకాలు జరగనున్న వేళ.. ప్రస్తుతానికి ఇరుపక్షాలు రెచ్చగొట్టే చర్యలకు దూరంగా ఉండాలని కోరుతున్నా. దీనికి మధ్యవర్తిత్వం వహించిన దేశాలకు అభినందనలు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా దౌత్య పరిష్కారాలకు మేం నిరంతరం మద్దతు ఇస్తాం తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ అభిప్రాయపడ్డారు.

# ఫ్యూచర్ సిటీ కోసం శరవేగంగా అడుగులు



## •సింగపూర్ కంపెనీకి

## మాస్టర్ ప్లాన్ బాధ్యతలు

**హైదరాబాద్,జూన్15:** ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి ఇటీవలఏ అక్కడ ఫ్యూచర్ సిటీ వెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. దీనికితోడు మాస్టర్ ప్లాన్ కూడా సిద్ధం చేస్తున్నారు. రానున్న ఆరేడేళ్లలో ఫ్యూచర్ సిటీని అందుబాటులోకి తీసుకుని రావడం లక్ష్యంగా శరవేగంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీనికితోడు కొన్న ప్రభుత్వ కార్యాలయాలను అక్కడికి తరలిస్తున్నట్లు వార్తలు వస్తున్నారు. ఇదే క్రమంలో ఫ్యూచటర్ సిటీ మాస్టర్ ప్లాన్ ఈ బాధ్యతలను సింగపూర్ కంపెనీకి ప్రభుత్వం అప్పగించినట్టు తెలుస్తున్నది. ఇందుకోసం గ్లోబల్ టెండర్లను పిలువగా.. ఆరు సంస్థలు టెండర్లలో పాల్గొన్నాయి. అందులో సింగపూర్‌కు చెందిన డీపీ ఆర్కిటెక్ట్స్ అనే సంస్థ లోయెస్ట్ బిడ్డర్‌గా నిలిచిందని సమాచారం.దీంతో ఆ సంస్థకే మాస్టర్ ప్లాన్ తయారీ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించినట్టు సమాచారం. 765 చదరపు కిలోమీటర్ల మేర ఫ్యూచర్ సిటీకి ఆ సంస్థ మాస్టర్ ప్లాన్ తయారు చేయనున్నది. 9 నెలల్లో మాస్టర్ ప్లాన్‌ను తయారు చేసి ఇచ్చేలా సంస్థకు బాధ్యతలు అప్పగించినట్టు అధికారవర్గాలు చెబుతున్నాయి. తొలిదశలో భాగంగా 30 వేల ఎకరాలపై మాస్టర్ ఎ÷–లాన్‌ను సిద్ధం చేయనున్నారు. అందులో భాగంగా వేటికి ఎంత భూమి వినియోగించాలి.. మౌలికవసతుల అవసరాలు, అభివృద్ధి ప్రాధాన్యాలను ప్లాన్‌లో పొందుపరచ నున్నారు. మొత్తంగా 30 వేల ఎకరాల్లో 13 వేల ఎకరాలను మౌలికవసతులు, పారిశ్రామిక అవసరాల అభివృద్ధికి వాడుకోబోతున్నారు. డెవలప్‌మెంట్‌లో భాగంగా లైఫ్‌సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలుస్తున్నది. 13 వేల ఎకరాల్లో సింహభాగం లైఫ్‌సైన్సెస్‌కు కేటాయించనున్నారు. 4 వేల ఎకరాల్లో లైఫ్‌సైన్సెస్ హబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఆ తర్వాత 2,177 ఎకరాల్లోఎలక్ట్రానిక్స్ అండ్ అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌ను అభివృద్ధి చేస్తారని తెలుస్తున్నది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వెహికల్స్‌కు ట్రెండ్, డిమాండ్ పెరగడంతో దానికీ ప్రాధాన్యం ఇచ్చారు. ఎలక్ట్రిక్ వెహికల్స్, ఎనర్జీ పార్క్ కోసం దాదాపు 2 వేల ఎకరాలు కేటాయించినట్టు తెలిసింది. ఏఐ సిటీ కోసం 400 ఎకరాలు, డేటా సెంటర్ హబ్ కోసం 310 ఎకరాలు, హెల్త్ సిటీకి 594 ఎకరాలు, ఎడ్యుకేషన్ అండ్ యూనివర్సిటీ డిస్టిక్ట్ర్ కోసం 255 ఎకరాల కేటాయింపులు చేసినట్టు చెబుతున్నారు. వాటితోపాటు రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌ల అభివృద్ధి కోసం 2,477 ఎకరాలను కేటాయించారు. మిక్స్‌డ్‌యూజ్‌పర్పస్‌లో ఎంటర్‌టైన్‌మెంట్, స్పోర్ట్స్, ఫర్నీచర్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు కూడా భూములు కేటాయించినట్టు చెబుతున్నారు. ట్రాన్స్‌పోర్ట్ కారిడార్లు, యుటిలిటీ నెట్‌వర్క్స్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వాణిజ్య ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాంతాలను మాస్టర్ ప్లాన్‌లో పొందు పరచనున్నారు. ప్రస్తుతం ఎఫ్‌సీడీఏ ప్రాంతం వివిధ హద్దుల్లోకి వస్తున్నది. ఉత్తర భాగంలోని కొన్ని ప్రాంతాలు హెచ్‌ఎండీఏ, మధ్యభాగంలో హైదరా బాద్ ఫార్మా సిటీ ఏరియా ఉంటున్నది. దక్షిణ భాగం గ్రామీణ ప్రాంతాలే ఉన్నాయని చెబుతున్నారు. ప్లాన్ ప్రకారం సిటీ అభివృ ద్ధిపై సమగ్ర ప్రణాళికను పొందుపరుస్తారని అధికారులు చెబుతున్నారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# విజయవాడ ట్రాఫిక్ సిగ్నళ్లకు ఏఐ టెక్నాలజీ - వెబ్, మొబైల్ ద్వారా నియంత్రణకు ఏర్పాట్లు

**విజయవాడ** నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు ట్రాఫిక్ పోలీసులు ఏఐ ఆధారిత సిగ్నల్ కంట్రోలర్లను ఏర్పాటు చేయనున్నారు. వెబ్ లేదా మొబైల్ యాప్ ద్వారా సిగ్నల్ లైట్లను నియంత్రించే ఈ వ్యవస్థను గత నెలలో రమేష్ ఆసుపత్రి కూడలిలో ప్రయోగాత్మకంగా అమలు చేయగా ఆశించిన ఫలితాలు లభించాయి. దీంతో నగరంలోని ఇతర కీలక కూడళ్లలో కూడా ఈ పరికరాలను నెలాఖరులోగా ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టారు. పైలెట్ ప్రాజెక్టుకు మంచి స్పందన : రమేష్ ఆసుపత్రి కూడలిలో అమలు చేసిన పైలెట్ ప్రాజెక్టు విజయవంతం కావడంతో బెంజి సర్కిల్, నిర్మలా జంక్షన్, మహానాడు, చల్లపల్లి బంగ్లా, పోలీసు కంట్రోల్ రూమ్, డీసీపీ బంగ్లా, ఆంజనేయ స్వామి కూడలి, చుట్టుగుంట జంక్షన్, విజయా టాకీస్, శారదా కళాశాల కూడలి, సీతారాం పురం, సీతన్నపేట గేట్, పడవలరేవు, అప్సర, ఫుడ్ జంక్షన్, మధురానగర్ వంటి రద్దీ ప్రాంతా



ల్లో కూడా ఈ వ్యవస్థను విస్తరించను న్నారు. మొబైల్ నుంచే సిగ్నల్ నియంత్రణ : సిగ్నల్ స్తంభాలకు అమర్చే ప్రత్యేక పరికరాలు సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానమై ఉంటాయి. ట్రాఫిక్ సిబ్బంది మొబైల్ యాప్ ద్వారా ఏ సమయంలో ఏ రంగు సిగ్నల్ ఇవ్వాలో నియంత్రిం చగలుగుతారు. ప్రస్తుతం కొన్ని కూడళ్లలో సమయాలను ముందుగానే సెట్ చేసి సిగ్నళ్లను నిర్వహిస్తుండగా, కొత్త విధానంతో పరిస్థితులకు అనుగుణంగా వెంటనే మార్పులు చేయడం సాధ్యమవుతుం ది. రద్దీకి అనుగుణంగా తక్షణ చర్యలు : భవిష్యత్తులో కూడళ్ల వద్ద అదనపు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాహనాల రద్దీని ప్రత్యక్షంగా పరిశీలించనున్నా రు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి కూడా పర్యవేక్షణ ఉండటంతో ట్రాఫిక్ సమస్యలను క్షణాల్లో గుర్తించి సిగ్నల్ సమయాలను మార్చే అవకాశం ఉంటుంది. ఏటీసీఎస్‌తో అనుసంధానానికి సన్నాహాలు : ఈ కంట్రోలర్లను భవిష్యత్తులో ఎడాప్టివ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ వాహనాల లెక్కింపు, నంబర్ ప్లేట్ గుర్తింపు కెమెరాల ద్వారా సేకరించే సమాచారాన్ని ఆధారంగా చేసుకుని సిగ్నళ్లు స్వయంచాలకంగా పనిచేసే విధానం అమలులోకి రానుంది. అయితే వాహనాల రద్దీని బట్టి సిగ్నళ్లను నియంత్రించడం వల్ల ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ జామ్‌లు తగ్గే అవకాశం ఉంది. అంతేకాకుండా సిగ్నల్ వద్ద వాహనాలు ఎక్కువసేపు నిలిచిపోకుండా ఉండటంతో ప్రయాణికుల సమయం ఆదా అవుతుంది. దానితో పాటు ట్రాఫిక్‌లో వాహనాలు నిలిచిపోయే సమయం తగ్గడంతో ఇంధన వినియోగం, వాయు కాలుష్యం తగ్గే అవకాశం ఉంది. నెంబరు ప్లేట్లను గుర్తించే ఏఎన్‌పీఆర్ : ఇది పూర్తైన తర్వాత కీలకమైన వాహనాల నెంబరు ప్లేట్లను గుర్తించే ఏఎన్‌పీఆర్ (ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నిషన్) కెమెరాలను నగరంలో బిగించాల్సి ఉంది. దీని ప్రత్యేకత ఏంటంటే దీని వల్ల ట్రాఫిక్ ఉల్లంఘనలను వేగంగా గుర్తించవచ్చు. చలాన్ల జారీ ప్రక్రియ పారదర్శకంగా ఉంటుంది. దొంగిలించిన వాహనాలను ట్రాక్ చేయడం కూడా సులభమవుతుంది. టోల్ ప్లాజాల్లో వేచిచూసే సమయం తగ్గుతుంది. భద్రతా పర్యవేక్షణ మరింత బలోపేతం అవుతుంది.

# డిప్యూటీ సీఎంకు వైఎస్ జగన్ విషెస్.. ఆయనకు వైఎస్సార్ అంటే గురుభక్తి

ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు విషెస్ తెలిపారు. ఆయన పుట్టిన రోజు కావడంతో శుభాకాంక్షలు జగన్ తెలిపారు. 'తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు దీర్ఘాయుష్షుతో, ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షిస్తున్నాను' అంటూ ట్వీట్ చేశారు. వైఎస్ జగన్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బర్త్ డే విషెస్ తెలిపారు. అయితే మల్లు భట్టి విక్కమార్కతో వైఎస్ జగన్‌కు ఎప్పటి నుంచో మంచి పరిచయాలు ఉన్నాయి. మల్లు భట్టి విక్రమార్కకు వైఎస్ జగన్ తండ్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంటే అభిమానం.. అలాగే ఆయన కుమారుడు వైఎస్ జగన్‌తో అనుబంధం ఉంది. మల్లు భట్టి విక్రమార్క తన ఇంట్లో ఉన్న పూజ గదిలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై అభిమానంతో.. ఆయన ఫోటోను పెట్టుకున్నారు. విక్రమార్క 2023 డిసెంబర్ 7న డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడానికి ముందు.. ఆయన తన నివాసంలో



ఉన్న పూజ గదిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్ తనను రాజకీయంగా ఎంతో ప్రోత్సహించారని విక్రమార్క ఎప్పుడూ చెబుతుంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004లో జరిగిన ఎన్నికల్లో వైఎస్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత భట్టికి ఎమ్మెల్సీగా అవకాశం దక్కింది. 2009లో భట్టికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది వైఎస్సార్.. అందుకే ఆయనంటే అభిమానం ఉంది. 2009 నుంచి విక్రమార్క మధిర నియోజకవర్గంలో గెలుస్తూ వస్తున్నారు.

# వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మొద్దు

**అమరావతి, జూన్ 15**: కొంత కాలంగా బీజేపీపై బురదజల్లడమే లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ మాటలను ప్రజలు నమ్మొద్దని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ లేని సమస్యను ఉన్నట్లుగా చూపిస్తూ.. అబద్ధపు ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. గతంలో తిరుపతిలో బస్సుల్లో దొంగ ఓటర్లను తీసుకువచ్చి ఓట్లు వేయించడానికి ప్రయత్నించిందన్నారు. ఆ సమయంలో బీజేపీ నాయకులు ఢిల్లీలో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో, వైసీపీకి సహకరించిన కలెక్టర్ సహా పలువురు అధికారులను విధుల నుంచి తొలగించారని గుర్తుచేశారు. ఓట్ల తొలగింపు అనేది నిబంధనల ప్రకారమే జరుగుతుందని... కేవలం చనిపోయిన వారి ఓట్లు, రెండు చోట్ల ఓట్లు ఉన్న వారి వివరాలను మాత్రమే తొలగిస్తారని స్పష్టం చేశారు. అన్ని వర్గాలను సమ న్యాయంతో చూసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని షేక్ బాజీ పునరుద్ఘాటించారు. ఓట్ల సర్వేపై దుష్ప్రచారాలు నమ్మొద్దు. ఓటర్ల ప్రత్యేక సర్వే ప్రక్రియపై దేశవ్యాప్తంగా సాగుతున్న అపోహలను మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా ఖండించారు. ఈ



ప్రక్రియను బీజేపీ ప్రభుత్వం తీసుకురాలేదని, కాంగ్రెస్ హయాం లోనే 2002లో ఇది మొదలైందని స్పష్టం చేశారు. దాదాపు 24 ఏళ్ల తర్వాత ఎన్నికల సంఘం మళ్లీ ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ సర్వే ద్వారా మైనారిటీల ఓట్లను తొలగిస్తున్నారనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, ఇది కేవలం నకిలీ ఓట్లను ఏరిపారేయడానికి మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఇతర దేశాల వారికి ఇక్కడ ఓట్లు ఉంటే అవి ఎలా వచ్చాయో పరిశీలిస్తారని, చోట్ల ఓట్లు ఉన్న వారి వివరాలను తొలగిస్తారని చెప్పారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా కోసమే ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను చేపట్టిందని సయ్యద్ బాషా వివరించారు.

# సింగపూర్ టెక్ అవసరాలు తీర్చేందుకు సిద్ధంగా ఉన్నాం

సింగపూర్‌లో భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. భారతదేశంలో సింగపూర్‌కు ఉన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను శిల్పక్ అంబులే వివరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి కావాలని సీఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా సింగపూర్ కంపెనీలను ప్రోత్సహించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ రంగాల్లో రాష్ట్రంలో ఉన్న అనుకూలతలను సీఎం వివరించారు. షిప్ బిల్డింగ్‌కు, సివిల్ ఏవియేషన్‌లో ఎంఆర్‌వో కేంద్రాలు నెలకొల్పేందుకు అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం: అంతేకాకుండా ప్రకృతి సేద్యం విషయంలో కొత్త లక్ష్యాలను సాధిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఇందులో భాగంగా 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యానికి రైతులు ముందుకొచ్చారని తెలిపారు. ప్రపంచ స్థాయి నాణ్యమైన ఉత్పత్తులు ఏపీలోని రైతులు పండిస్తున్నారన్నారు. హార్టికల్చర్ పంట ఉత్పత్తులు ఎగుమతులు చేసే స్థాయిలో ఉన్నామని



తెలిపారు. ఆహార రంగంలో ట్రేసబిలిటీ ప్రయత్నిస్తున్నామన్నారు. అదే విధంగా రోబోటిక్స్, మెడికల్ డివైసెస్, హార్డ్‌వేర్, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాల్లో సహకారం కోరుతున్నామన్నారు. సింగపూర్ టెక్ రంగ అవస రాలు తీర్చేందుకు ఆంధ్రప్రదేశ్ యువత సిద్ధంగా ఉందని సీఎం తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడుల విషయంలో పొలిటికల్ సిస్టం, బ్యూరోక్రసీలో జాప్యం లేకుండా ప్రధాని మోదీ చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. పెట్టుబడులతోనే అభివృద్ధి, సంపద సృష్టి, ఉద్యోగ, ఉపాధి సాధ్యం అవుతుంది. ప్రపంచ స్థాయి సంస్థలు ఏపీకి: భారతదేశాన్నినెంబర్ 1 చేయాలనే లక్ష్యంతో ప్రధాని మోదీ నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. ఏపీలో పెట్టుబడుల విషయంలో ప్రధాని చొరవ కారణంగా ప్రపంచ స్థాయి సంస్థలు ఏపీకి వచ్చాయని వివరించారు. హిందూ గ్రోత్ రేట్ 1 నుంచి 2 శాతం మాత్రమేఅని ఒకప్పుడు హేళన చేసేవాళ్లు ఇప్పుడు పరిస్థితి మారిందని, ఏ రంగంలో పెట్టుబడులకు అయినా భారతదేశం సిద్దంగా ఉందని స్పష్టం చేశారు. పాలసీలు, సాంకేతిక నిపుణులు, అవసరమైన ఎకో సిస్టంతో ప్రధాని దేశాన్ని పెట్టబ డులకు సిద్దంగా ఉంచారన్నారు. పెట ్టుబడులకు సహకారమం దిస్తామన్న అంబులే: సింగపూర్ విశ్వవిద్యాలయాలు-- ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల మధ్య భాగస్వామ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్ ఎకో సిస్టంలో సింగపూర్ చాలా ముందు ఉందని అంబులే తెలిపారు. భారత్‌లోని వివిధ రాష్ట్రాలతో సింగపూర్ కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉందని అన్నారు. ఏపీలో పెట్టుబడులకు అసవరమైన సహకా రాన్ని అందిస్తామని అంబులే తెలిపారు. తయారీ రంగాన్ని ప్రోత్సహించేలా ఆంధ్రప్రదేశ్ లో వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానాన్ని అనుసరిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం వివరించారు. భూ సమీకరణ విధానం ద్వారా ప్రాజెక్టులకు భూములు ఇస్తున్నామని చెప్పారు. కాపిటలిస్టులు ముందుకు రావాలన్న సీఎం: తద్వారా పారిశ్రామిక ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ఇదే సరైన సమయమన్న చంద్రబాబు, పెట్టుబడిదారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఉందని, ఆవిష్కరణల్ని ప్రోత్సహించేందుకు వెంచర్ కాపిటలిస్టులు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు సమావేశంలో కోరారు.

# ఏపీలో పేదవారికి శుభవార్త.. రూ.లక్ష నుంచి రూ.50వేల వరకు ఇస్తారు, ఉచితంగానే.

ఆంధ్రప్రదేశ్‌లో పేదలకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. 2029నాటికి అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇళ్లు నిర్మిస్తామన్నారు గృహనిర్మాణశాఖ మంత్రి పార్థసారథి . రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత 5.50 ఇళ్లు పూర్తి చేశామన్నారు.. వీటిని అబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. మరో రెండు నెలల్లో (ఆగస్టు నాటికి) మరో 2.70 ఇళ్లు, సెప్టెంబర్ నాటికి 1.62 ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పీఎంఏవై 2.0 కింద ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. ఏపీలో పీఎంఏవై 2.0 కింద ఇళ్ల కోసం 10.42 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ఇంటి




నిర్మాణాల కోసం పేదలు పడుతున్న ఇబ్బందుల్ని గమనించి ప్రభుత్వం వారికి సాయం చేస్తోందన్నారు గృహనిర్మాణశాఖ మంత్రి పార్థసారథి. అందుకే పీవీటీజీలకు రూ.లక్ష, ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీలకు రూ.50 వేలు, బీసీలకు రూ.50 వేలు, మైనార్టీలకు రూ.50వేల చొప్పున అదనంగా ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాపై రూ.3,219.75కోట్ల భారం పడింది. 2026-27కు సంబంధించి మొత్తం 4.54 లక్షల ఇళ్లు, 2027-28లో 3.90 లక్షల ఇళ్లు, 2028-29లో 2.68 లక్షల ఇళ్లను నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. ఈ ఇళ్ల నిర్మాణం కోసం మొత్తం రూ.14,300 కోట్లు ఖర్చు చేయబోతున్నామని ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా మారిన ఇళ్ల నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం మళ్లీ గాడిలో పెడుతుందని.. పేదలకు నాణ్యతతో ఇళ్లు తీసుకుంటున్నామన్నారు. ప్రధానమంత్రి ఆవాస యోజన 1.ా) పథకం ద్వారా రాష్ట్రంలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వం పరుగులు పెట్టించిందన్నారు మంత్రి. 2025 నవంబర్ 12న ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా 3లక్షల మంది పేదలకు సొంతిళ్లను అందించి వారి కళ్లల్లో ఆనందాన్ని నింపామన్నారు. రెండో విడతలో 2.50లక్షల ఇళ్లను పూర్తిచేసి, లబ్ధిదారులకు వాటిని ఉగాది సందర్భంగా ఈ ఏడాది మార్చి నెలలో అందించామన్నారు. వచ్చే నాలుగైదు నెలల్లో మరికొన్ని ఇళ్లను లబ్ధిదారులకు అందించి కూటమి ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేరుస్తుందన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అదరపు ఆర్థికసాయం విధానాన్ని పునరుద్ధరించడంతో లక్షలాది పేదల ఇళ్లల్లో, కళ్లల్లో ఆనందంలో ఉన్నారన్నారు. చంద్రబాబునిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 5.98లక్షల ఎస్సీ, ఎస్టీ, బీసీల కల నెరవేరుతోందన్నారు మంత్రి పార్థసారథి. 2024-2029 మధ్య కూటమి ప్రభుత్వం పేదవారికోసం 16,63,155ఇళ్లను నిర్మిస్తుందన్నారు. 2029నాటికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు కేటాయిస్తామన్నారు.

# మైనార్టీ సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన వైసీపీ:

**అమరావతి, జూన్15:**
గొడ్డలి పార్టీ హయాంలో మైనార్టీ సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బిడ్డలు డీఎస్సీ ద్వారా టీచర్లుగా ఉద్యోగాలు సాధిస్తే వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు కడుపు మంటగా ఉందన్నారు. కుంభకర్ణుడిలా 9 నెలలు నిద్రపోయి ఇప్పుడు లేచి డీఎస్సీపై వైసీపీ అధినేత విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సోమవారం రాజధాని అమరావతిలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డీ ఫరూక్ విలేకర్లతో మాట్లాడుతూ.. కడపలో హజ్ భవన్ నిర్మిస్తే దాన్ని పూర్తి చేయకుండా ఐదేళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీల కోసం కూటమి ప్రభుత్వంలో రూ.5 వేల కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హజ్



యాత్రికులకు రూ. లక్ష ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం ఇస్తూ మైనార్టీ బిడ్డల చదువుకు తోడ్పడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు వైఎస్ జగన్ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తలేనని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కర్నూలుకు త్వరలోనే హైకోర్టు బెంచ్ తీసుకొస్తామన్నారు.

# మహిళల గౌరవాన్ని దెబ్బతీసేలా అమర్‌నాథ్ వ్యాఖ్యలు

**విశాఖపట్నం, జూన్ 15 :**
మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంమంత్రి వంగలపూడి అనితపై అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలు మహిళా లోకాన్ని అవమానించేలా ఉన్నాయని ధ్వజమెత్తారు. (సోమవారం) విశాఖపట్నం వేదికగా పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. ఒక మహిళా మంత్రిని లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత దూషణలకు దిగడం వైసీపీ సంస్కారహీన, దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసేలా అమర్‌నాథ్ వ్యాఖ్యలు ఉన్నాయని పల్లా శ్రీనివాసరావు ఆగ్రహించారు. మహిళా సాధికారత గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీ నాయకులకు లేదని ధ్వజమెత్తారు. గొడ్డలి పార్టీ నేతల మాటల్లో మహిళల పట్ల గౌరవం, బాధ్యత పూర్తిగా లోపించాయని మండిపడ్డారు.



గుడివాడ అమర్‌నాథ్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల గౌరవం, ఆత్మాభిమానాన్ని కాపాడేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వైసీపీ నేతల విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలని హితవు పలికారు. హోంమంత్రి అనితపై గుడివాడ అమర్నాథ్ చేసిన తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

# విద్యార్థుల్లారా ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు:

**విజయనగరం, జూన్ 15:**
పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' జిల్లా స్థాయి విజయోత్సవ సభ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'డ్రగ్స్ రహిత రాష్ట్రం' థీమ్‌తో జిల్లాలో విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. ఎన్డీఏ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నామని అన్నారు. ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా భావిస్తున్నట్లు తెలిపారు. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు వెనుకబడిన జిల్లాలు కాదని.. వెనక ఉండి నడిపించే జిల్లాలని హోం మంత్రి వెల్లడించారు. అతి త్వరలోనే భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారని తెలిపారు. ఉత్తరాంధ్రలో గూగుల్ డేటా సెంటర్, స్టీల్ ప్లాంట్ లాంటి ఎన్నో పరిశ్రమలు వచ్చాయన్నారు. నిరుద్యోగ



యువతకు వేలాది సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. దేశంలోనే పింఛనులు అత్యధికంగా ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. ఒంటరి మహిళకు, దివ్యాంగులకు, అవ్వ, తాతలకు ఎన్డీఏ ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని అనిత అన్నారు. అన్నదాత సుఖీభవతో రైతులకు అండగా నిలుస్తున్నామన్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే, అంత మంది పిల్లలకు కూడా తల్లికి వందనం ఇచ్చామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. లోకేశ్ పాదయాత్ర చేసే సమయంలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ చాలా ఎక్కువగా కనిపించేవన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో గంజాయిపై ఉక్కుపాదం మోపినట్లు తెలిపారు. ఈగల్ అనే ఒక వ్యవస్థను తీసుకువచ్చామని చెప్పారు. గంజాయి రవాణా చేసిన, సాగు చేసిన, గంజాయి సేవించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి స్పష్టం చేశారు. వారి ఆస్తులను కూడా జప్తు చేస్తున్నామని తెలిపారు. చదువుకున్న వయసులో చిన్న చిన్న తప్పిదాలు వలన వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. విద్యార్థులు ఉజ్వలమైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఉద్యోగాలు మీ ఇంటికే వస్తున్నాయని తెలిపారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కోసం మంత్రి నారా లోకేశ్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు త్యాగాలు చేసి మరీ పిల్లలను చదివిస్తున్నారని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పలువురు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఏఆర్ దామోదర్, అధికారులు పాల్గొన్నారు.


TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# ఇజ్రాయెల్‌కు మోదీ సర్కార్ బ్లైండ్ సపోర్ట్- విదేశాంగ విధానంలో సమతుల్యత అవసరం



**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలకు ముగింపు పలికే దిశగా అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. అయితే ఈ పరిణామాలను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై తీవ్ర విమర్శలు గుప్పించింది. అయితే ఈ పరిణామం భారత్ ఎదుర్కొంటున్న ఆర్థిక, విదేశాంగ సవాళ్లకు పూర్తి పరిష్కారం కాదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్, ప్రస్తుతం మళ్లీ ప్రాంతీయ, ప్రపంచ రాజకీయాల్లో ప్రభావాన్ని పెంచుకుంటోందని, ఇది భారత్?కు సవాల్?ను విసురుతోందని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.జూన్ 19న జెనీవాలో ఒక ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందన్న సమాచారం సానుకూల పరిణామని జైరాం రమేశ్ అన్నారు. అయితే ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెలువడకపోయినా, ఈ చర్య ప్రాంతీయ స్థిరత్వానికి దోహదపడుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందాన్ని అమెరికా, ఇరాన్ మాత్రమే కాకుండా ఇజ్రాయెల్ కూడా గౌరవిస్తే పరిస్థితులు మరింత మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తాత్కాలిక ఒప్పందంగా ప్రారంభమైనా, భవిష్యత్తులో శాశ్వత శాంతి, సాధారణ సంబంధాల పునరుద్ధరణకు ఇది మార్గం సుగమం చేయాలని ప్రపంచవ్యాప్తంగా ఆకాంక్షలు ఉన్నాయని పేర్కొన్నారు.హర్మూజ్ తెరవడం భారత్‌కు ప్రయోజనంప్రపంచ చమురు రవాణాలో కీలక పాత్ర పోషించే హర్మూజ్?ను పూర్తిసాయిలో తిరిగి తెరవబడితే భారత్‌కు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని జైరాం రమేశ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఇంధన దిగుమతులపై ఆధారపడే భారత ఆర్థిక వ్యవస్థకు ఇది అనుకూల ప్రభావం చూపుతుందని తెలిపింది. అయితే, ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక సమస్యలకు ఈ పరిణామం ఒక్కటే పరిష్కారం కాదని పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం ప్రారంభానికి ముందే రూపాయి విలువపై ఒత్తిడి పెరిగిందని, డాలర్ల డిమాండ్-సరఫరా మధ్య అంతరం విస్తరించిందని గుర్తుచేశారు. ఆర్థిక వ్యవస్థపై ఆందోళనలదేశీయ డిమాండ్ మందగించడం వల్ల ప్రైవేట్ పెట్టుబడులు బలహీనంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. గత దశాబ్ద కాలంగా వాస్తవ వేతనాల్లో పెద్దగా పెరుగుదల లేదని ఆరోపించారు. అదేవిధంగా చైనా నుంచి దిగుమతులను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దీంతో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడకపోవడంతో పరిశ్రమల విస్తరణ కూడా ఆశించిన స్థాయిలో జరగలేదని విమర్శించారు. అదేవిధంగా చైనా నుంచి దిగుమతులను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పన్ను శాఖలు, దర్యాప్తు సంస్థలకు ఉన్న విస్తృత అధికారాలు పెట్టుబడిదారుల నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని కూడా ఆయన ఆరోపించారు.మోదీ విదేశాంగ విధానంపై విమర్శలుఇజ్రాయెల్ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. ఇజ్రాయెల్‌కు మోదీ ప్రభుత్వం "గుడ్డి భక్తి"తో, బేషరతుగా మద్దతు ఇస్తోందని జైరాం రమేశ్ ఆరోపించారు. "మోదీ తన వైఖరిని మార్చుకుంటారని ఆశించడం చాలా ఎక్కువ అవుతుంది. కానీ మానవతా దృక్పథం, భారతదేశం గతంలో అనుసరించిన విధానాలు మాత్రమే కాదు, దేశ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కూడా ప్రస్తుతం కనిపిస్తున్నదానికంటే మరింత సమతుల వైఖరి అవసరం" అని వ్యాఖ్యానించారు.పాకిస్థాన్ ప్రభావం పెరిగిందన్న కాంగ్రెస్2008 ముంబయి ఉగ్రదాడుల అనంతరం భారత్ అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్‌ను ఒంటరిని చేయడంలో విజయం సాధించిందని జైరాం రమేశ్ పేంఏర్పడకపోవడంతో పరిశ్రమల విస్తరణ కూడా ్కొన్నారు. అయితే ప్రస్తుతం పాకిస్థాన్ ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిలో మళ్లీ ప్రభావాన్ని పెంచుకుంటున్నట్లు కనిపిస్తోందని అన్నారు. చైనాతో పాకిస్థాన్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడటం భారత్‌కు కొత్త భౌగోళిక-రాజకీయ సవాళ్లను సృష్టిస్తోందన్నారు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని భారత విదేశాంగ విధానం మరింత చురుకుగా, సమతుల్యంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు.

# కేరళలో 'నిఫా' కలకలం.. తమిళనాడు అలర్ట్.. సరిహద్దుల్లో మెడికల్ క్యాంప్‌లు, ఆంక్షలు




**చెన్నై/ఊటీ, జూన్ 15:** పొరుగు రాష్ట్రమైన కేరళలో మళ్లీ 'నిఫా' వైరస్ కేసులు వెలుగుచూడటంతో తమిళనాడు ప్రభుత్వం అప్రమత్తమైంది. కేరళ నుంచి తమిళనాడులోకి వైరస్ వ్యాపించకుండా నిరోధించడానికి సరిహద్దు జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించారు. కేరళ, కర్ణాటక రాష్ట్రాలతో సరిహద్దులను పంచుకునే ప్రాంతాలతో పాటు పర్యాటక ప్రాంతాలైన నీలగిరి (ఊటీ), కోయంబత్తూరు జిల్లాలపై ఆరోగ్య శాఖ ప్రత్యేక నిఘా ఉంచింది. తమిళనాడు పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్ () ఆదేశాల ప్రకారం.. కేరళ సరిహద్దుల్లోని వాలామార్, ఉడుమలైపేట, నాడుగాని, తాళూర్, చోలాడి, పాట్టవయల్ సహా 13 కీలక అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద ఆరోగ్య శాఖ ప్రత్యేక బృందాలను మోహరించింది. చెక్‌పోస్టుల వద్ద 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేశారు. కేరళ నుంచి వచ్చే ప్రయాణికులు, పర్యాటకులు, నిత్యం పనుల కోసం సరిహద్దులు దాటే వలస కూలీలకు థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.జ్వరం, తీవ్రమైన తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, వాంతులు వంటి నిఫా ప్రాథమిక లక్షణాలు ఉన్నవారిని అధికారులు ప్రత్యేకంగా గుర్తిస్తున్నారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారిని వెంటనే ఐసోలేషన్‌కు తరలించేందుకు సరిహద్దుల్లో అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. నీలగిరి జిల్లా కలెక్టర్, ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (ౡఎజం), ప్రైవేట్ క్లినిక్‌లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జ్వరం లేదా మెదడు వాపు లక్షణాలతో వచ్చే రోగుల వివరాలను, వారి ట్రావెల్ హిస్టరీని నిరంతరం గమనించాలని, ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే స్టేట్ సర్వైలెన్స్ విభాగానికి నివేదించాలని స్పష్టం చేశారు.

# ఉచిత బస్సు పథకం వేళ కేరళ మంత్రి తలపై పడిన పాయసం



**తిరువనంతపురం:** కేఎస్ఆర్‌టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం కోసం కేరళం ప్రభు త్వం ప్రవేశపెట్టిన 'ప్రియదర్శని' స్కీమ్ అమల ్లోకి వచ్చింది. రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రి బిందు కృష్ణ (దీఱఅఎఐ ఖతీఅంష్ట్రఋ) సోమవారంనాడు స్వయంగా బస్సు ఎక్కి ప్రయాణం సాగించారు. ఈ సమయంలో ఆమెకు ఊహించని అనుభవం ఎదురయింది. బస్సు రద్దీగా ఉండటంతో అనుకోకుండా ఆమె తలపై, దుస్తులపై పాయసం ఒలికిపోయింది. దీంతో కొద్దిపాటి గందరగోళం నెలకొన్నప్పటీ మంత్రి సంయమనంతో వ్యవహరించి తన కార్యక్రమాన్ని కొనసాగించారు.కొల్లాం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మంత్రి బిందు కృష్ణ రద్దీగా ఉన్న బస్సులో ప్రయాణించారు. మంత్రికి శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రయాణికులకు పాయసం పంచారు. బస్సు రద్దీగా ఉండటం, పాయసం అందిస్తుండగా అది కదలడంతో పాత్రలోని పాయసం ఆమె తలపై, దుస్తులపై ఒలికింది. ఆమె వెంటనే తుడుచునే ప్రయత్నం చేయడంతో కార్యకర్తలు సహాయం చేయడం కనిపించింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకి అనుగుణంగా 'ప్రియదర్శిని' పథకాన్ని ముఖ్యమంత్రి వీడి సతీశన్ చేతులమీదుగా సోమవారంనాడు ప్రారంభించింది. ఈ పథకం పేద, వర్కింగ్ మహిళలకు ఎంతో ప్రయోజనకారిగా ఉంటుందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని చెప్పారు. పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి సీపీ జాన్, ఎస్సీస ఎస్టీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి కేసీ తులసి, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటనపై స్పందించిన కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు





**అహ్మదాబాద్ :** ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తు తుది దశలో ఉందని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. అంతర్జాతీయ దర్యాప్తు విధానాలను (ప్రోటోకాల్‌లను) కచ్చితంగా పాటిస్తూ ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) త్వరలోనే తన తుది నివేదికను సమర్పించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఏఏఐబీ తుది నివేదిక కోసం తామంతా ఎదురు చూస్తున్నామని వెల్లడించారు."ఎయిర్ ఇండియా ౚ×-171 విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తు తుది నివేదిక కోసం మేమంతా ఎదురుచూస్తున్నాం. ఏఏఐబీ ఈ దర్యాప్తు ప్రక్రియను అనవసరంగా వేగవంతం చేయాలని అనుకోవడం లేదు. అంతర్జాతీయ దర్యాప్తు విధానాలను (ప్రోటోకాల్‌ను) చాలా కచ్చితంగా పాటించాలనుకుంటోంది. ఇది అంతర్జాతీయ దర్యాప్తు విధానంలోని ఏ దశనూ విస్మరించట్లేదు. ఏఏఐబీ విమాన ప్రమాదం దర్యాప్తుపై చాలా క్షుణ్ణంగా దృష్టి సారిస్తోంది. అందుకే కాస్త సమయం తీసుకుంటోంది. అయితే ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటనకు సంబంధించిన దర్యాప్తు చివరి దశలో ఉండడంతో ఇటీవలే ఏఏఐబీ ఒక ప్రకటన విడుదల చేసింది. దర్యాప్తును పూర్తి చేసి, త్వరలోనే మాకు తుది నివేదికను ఏఏఐబీ సమర్పించవచ్చు."-- కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రివిమాన దుర్ఘటనలో 260 మంది మృతికాగా, గతేడాది జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా ౚ×-171 విమానం ప్రమాదానికి గురైంది. ఓ హాస్టల్ భవనంపై కుప్పకూలింది. ఈ ఘటనలో 229 మంది విమాన ప్రయాణికులు, 12 మంది సిబ్బంది, 19 మంది విద్యార్థులు సహా మొత్తం 260 మంది మరణించారు. ఈ ప్రమాదంలో విశ్వాస్ కుమార్ అనే వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. బాధిత కుటుంబాలకు టాటా గ్రూప్ పరిహారం ఇచ్చింది. ఈ ఘటనపై ఏఏఐబీ దర్యాప్తు చేస్తోంది.ప్రకటన రిలీజ్ చేసిన ఏఏఐబీఅయితే ఈ ఘటన జరిగి 2026 జూన్ 12 (శుక్రవారం) నాటికి ఏడాది పూర్తైంది. ఈ క్రమంలో అహ్మదాబాద్ విమాన దుర్ఘటన దర్యాప్తునకు సంబంధించి ఏఏఐబీ ఒక మధ్యంతర ప్రకటన రిలీజ్ చేసింది. ప్రమాదానికి అసలు కారణం తెలుసుకునేందు కు ఫ్లైట్ రికార్డర్ డేటా, ఇంజిన్ భాగాలు, ఇతర ఆధారాలను విశ్లేషిస్తున్నామని స్పష్టం చేసింది. ఇప్పటి వరకు దర్యాప్తులో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొంది. సేకరించిన సాక్ష్యాలు, పరిశీలన ఫలితాలను సమగ్రంగా, సమన్వయంతో విశ్లేషిస్తున్నట్లు తెలిపింది. గతేడాది కాలంగా దర్యాప్తు బృందం ప్రమాదానికి సంబంధించిన సాంకేతిక, నిర్వహణ, సంస్థాగత, మానవ కారకాలపై విస్తృతమైన పరిశీలన చేపట్టామని వివరించింది. సమగ్రమైన, స్వతంత్రమైన, నిష్పాక్షికమైన దర్యాప్తును నిర్వహించడానికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పింది. అంతర్జా తీయ సమీక్షలు, సంప్రదింపు ప్రక్రియలు పూర్తైన తర్వాత విమాన ప్రమాదంపై తుది నివేదిక విడుదల చేస్తామని పేర్కొంది. 'దుర్ఘటనపై సమగ్రమైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తున్నాం'"విమాన వ్యవస్థలు, ఫ్లైట్ రికార్డర్ డేటా, ఇంజిన్ సంబంధిత భాగాలు, నిర్వహణ, కార్యకలాపాల రికార్డులు, అలాగే దర్యాప్తునకు సంబంధించిన ఇతర సాక్ష్యాల పరిశీలన, విశ్లేషణలో గణనీయమైన పురోగతి సాధించాం. సేకరించిన సాక్ష్యాధారాలు, వివిధ పరీక్షల ఫలితాలను ప్రస్తుతం సమగ్రంగా, ఏకీకృత పద్ధతిలో విశ్లేషిస్తున్నాం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటనపై సమగ్రమైన, స్వతంత్రమైన, నిష్పాక్షికమైన దర్యాప్తును నిర్వహించడానికి కట్టుబడి ఉన్నాం. అన్ని దర్యాప్తు కార్యకలాపాలు, ఐసీఏఓ (×జూూ) అనెక్స్ 13 కింద నిర్దేశించిన అవసరమైన అంతర్జాతీయ సమీక్ష, సంప్రదింపుల ప్రక్రియలు పూర్తైన తర్వాత తుది నివేదిక విడుదల చేస్తాం. విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారందరి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాం. ఈ దుర్ఘటన వల్ల ప్రభావితమైన వారందరూ అనుభవిస్తున్న శాశ్వతమైన బాధను, నష్టాన్ని మేము అర్థం చేసుకోగలం" అని ఏఏఐబీ ప్రకటనలో తెలిపింది.

# ఇందిరాగాంధీ బతికుంటే బీజేపీని నిషేధించేవారు




**న్యూ ఢిల్లీ :** జైపూర్‌లో జరిగిన ఒక అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అశోక్ గెహ్లాట్ మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో ఉన్న వాతావరణంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తన 50 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇలాంటి 'అత్యంత ప్రమాదకరమైన' వాతావరణాన్ని ఎప్పుడూ చూడలేదని ఆయన పేర్కొన్నారు.'నేను పూర్తి బాధ్యతతో ఈ మాట చెబుతున్నాను.. దేశంలో ప్రస్తుత వాతావరణం తీవ్ర ఆందోళనకరంగా ఉంది. దేశ ప్రజలు ఇప్పటికైనా మేల్కొనకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు అనుభవి ంచాల్సి వస్తుంది. అధికారంలో ఉన్నవారు ఉద్దేశపూర్వకంగా మతపరమైన ధ్రువీకరణకు పాల్పడుతున్నారు' అని గెహ్లాట్ ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ ఒక్క ముస్లిం అభ్యర్థికి కూడా సీటు ఇవ్వకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. 'దేశ ప్రజలకు చూపించడానికైనా కనీసం ఒక ఐదు సీట్లు ఇవ్వాల్సింది. కానీ తాము కేవలం 'ప్యూర్ హిందూత్వ పార్టీ' అని ప్రాజెక్ట్ చేసుకోవడమే వారి ఉద్దేశం. కేవలం హిందూత్వ మద్దతుదారుల ను రెచ్చగొట్టి పాలించాలనేదే వారి ఆలోచన. ఇందిరాగాంధీ లాంటి మహోన్నత నాయకురాలు నేడు బతికుంటే ఇలాంటి పార్టీపై నిషేధం విధించేవారు. కేవలం హిందువుల పేరుతోనే రాజకీయం చేయాలనుకుంటున్నారా?' అని ఆయన నిలదీశారు.కాంగ్రెస్‌కు హిందువులంటే ద్వేషం: బీజేపీ కౌంటర్అశోక్ గెహ్లాట్ వ్యాఖ్య లపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి హిందువులు, హిందూత్వంపై ఉన్న ద్వేషాన్ని స్పష్టం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం హిందూత్వం అనేది ఒక జీవన విధానం. మరి దానిని ఇందిరాగాంధీ ఎందుకు నిషేధిస్తారు?' అని పూనావాలా ప్రశ్నించారు. గెహ్లాట్ వ్యాఖ్యల్లో కాంగ్రెస్ నాయకుల 'ఎమర్జెన్సీ మైండ్‌సెట్' కనిపిస్తోందని విమర్శించారు. 'కాంగ్రెవ్యాఖ్యల్లో కాంగ్రెస్ నాయకుల 'ఎమర్జెన్సీ స్ పార్టీ ఇప్పుడు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లా లేదు.. అది ఒక 'ఇండియన్ నేషనల్ ఖలీఫేట్' లా మారిపోయింది. అందుకే వారు దేశ వనరులపై మొదటి హక్కు ముస్లింలదే అంటారు. కాంగ్రెస్‌కు ముస్లింలు కావాలి, కానీ ఎవరైనా వారిని పాపాత్ములుగా చూస్తూ చర్యలు తీసుకోవాలని మాట్లాడుతున్నారు.' అని పూనావాలా మండిపడ్డారు.

# పాకిస్థాన్‌లో కూలిన శిక్షణ విమానం.. ఇద్దరు పైలట్లు మృతి




**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ వైమానిక దళాని కి చెందిన శిక్షణ విమానం కూలింది. ఖైబర్ ఫక్తున్‌క్వా ప్రావిన్సులోని మర్దాన్‌లో జరిగిన ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు మృతిచెందారు. రొటీన్ ట్రైనింగ్ మిషన్‌లో భాగంగా జరిగిన ఫ్లయింగ్ సెషన్ విషాదానికి దారి తీసింది. మృతులను పాక్ వైమానిక దళానికి చెందిన ఫ్లయిట్ లెఫ్టినెంట్ మొమహ్మద్ ఖాసిమ్ అబ్దుల్లా, పాక్ నేవీకి చెందిన లెఫ్టినెంట్ తాహా అబ్బాస్ గా గుర్తించారు. ఈ ప్రమాదం పట్ల దర్యాప్తునకు ఆదేశించినట్లు వైమానిక దళం పేర్కొన్నది. పైలట్ మృతుల పట్ల ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీతో పాటు వివిధ దళాలకు చెందిన చీఫ్‌లు సంతాపం ప్రకటించారు. పైలట్ల మృతి పట్ల దేశాధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా నివాళి అర్పించారు. వారం క్రితమే పాకిస్థాన్ ఆర్మీ ఏవియేషన్‌కు చెందిన ఎంఐ-17 హెలికాప్టర్.. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముజఫరాబాద్ వద్ద సాంకేతిక లోపం వల్ల కూలిన విషయం తెలిసిందే. జూన్ 10వ తేదీన జరిగిన ఆ ఘటనలో 22 మంది సిబ్బంది మృతిచెందారు. ఆ ఘటన పట్ల కూడా దర్యాప్తునకు ఆదేశించారు. పాకిస్థాన్‌లో ఇటీల ఆ దేశ సైన్యానికి చెందిన హెలికాప్టర్లు, ఎయిర్‌క్రాఫ్ట్‌లు కూలాయి.

# అమెరికా, ఇరాన్ మధ్య డీల్‌ను స్వాగతించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియా సంక్షోభానికి తెరపడనున్న విషయం తెలిసిందే. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి డీల్ కుదిరినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన మోదీ స్పందించారు. పశ్చిమాసియా సంక్షోభ పరిష్కారానికి ఇరాన్, అమెరికా మధ్య కుదిరిన అవగాహన ఒప్పందాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆ డీల్ అమలు వల్ల పశ్చిమాసియాలో శాంతి స్థాపన జరుగుతుందని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎక్స్ అకౌంట్‌లో ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. పశ్చిమాసియా సంక్షోభం వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆర్థిక సమస్యలు ఉత్పన్నమైనట్లు వెల్లడించారు. అనేక దేశాల్లో చాలా మంది ప్రాణాలు కూడా కోల్పోయినట్లు చెప్పారు. నిరంతర చర్చల ప్రక్రియ ద్వారా వాషింగ్టన్, టెహ్రాన్ తమ మధ్య ఉన్న విబేధాలను పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ సూచించారు.

# మేము ఎవరికీ బీ-టీమ్ కాదు- అన్యాయంపై మాతోపాటు ప్రతి ఒక్కరూ పోరాడాలి




**జైపూర్ :** తమ వెనుక ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఉందన్న వాదనను కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఖండించారు. తాము ఎవరికీ బీ-టీమ్ కాదని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలపై నిరసన కార్య క్రమం చేపట్టేందుకు రాజస్థాన్‌ని జైపూర్‌కు వచ్చిన ఆయన, ప్రస్తుత విద్యా విధానం, యువత ఎదుర్కొంటున్న సమస్యలు, తమ పార్టీ భవిష్యత్తు తదతదిర అంశాలపై ఈటీవీ భారత్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు.ప్రశ్న : జైపూర్‌లో పెద్ద ఎత్తున ధర్నా చేస్తున్నారు కదా? మీ ముఖ్యమైన డిమాండ్లు ఏమిటి?అభిజీత్ దీప్కే : కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. ఇదే మా ప్రధానమైన డిమాండ్. ఆయన చర్యల వల్లే నీట్? అభ్యర్థులు బలవన్మరణానికి పాల్పడే పరిస్థితి వచ్చింది. నీట్, సీబీఎస్ఈ, ఎస్ఎస్‌సీ, జీడీసీ, యూటీ లాంటి పరీక్షలు రాసే కోటి మందికి పైగా విద్యార్థుల భవిష్యత్ దీని వల్ల తీవ్రంగా ప్రభావితం అయ్యింది. అందుకే దీనికంతటికీ ఎవరైనా నైతిక బాధ్యత వహించాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకుండా విద్యార్థులకు న్యాయం జరగదు. ఇందుకోసం మేము గతంలో దిల్లీలో భారీ నిరసన చేపట్టాం. ఇప్పుడు జైపూర్‌లో నిరసనలు చేస్తున్నాం.ప్రశ్న : కాక్రోచ్ జనతా పార్టీ అనేది ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్?)నకు 'బి-టీమ్?అని ప్రచారం జరుగుతోంది. దీనిపై మీరేమంటారు అభిజీత్ దీప్కే : కాక్రోచ్ జనతా పార్టీకి ఫలానా పార్టీ మద్దతు ఉందని అనడం అంటే అది మన దేశ యువతను అవమానించడమేనని నేను భావిస్తున్నాను. 2 కోట్ల మందికి పైగా ప్రజలు మాతో చేరారు. కానీ ఆప్‌నకు కనీసం 2 కోట్ల మంది కార్యకర్తలు కూడా లేరు. ఒకవేళ మేము ఆప్‌నకు బి-టీమ్ అయితే, ఆ రెండు కోట్ల మంది సీజేపీలో కాకుండా ఆప్‌లో చేరేవారు.

మనవాణికి జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..
TGTEL/25/A1132

# పవర్ ప్లేలోనే వైభవ్, ప్రభ్‌సిమ్రన్ ఔట్
# బతికిపోయిన శ్రీలంక బౌలర్లు

ఐపీఎల్ 19వ సీజన్‌లో చితక్కొట్టిన వైభవ్ సూర్యవంశీ(21) భారత జెర్సీతో మాత్రం విఫలమయ్యాడు. ముక్కోణపు సిరీస్‌లో శ్రీలంక ఏ బౌలర్లను ఉతికేస్తాడనుకుంటే సులువుగా వికెట్ ఇచ్చేశాడీ హిట్టర్. మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(11) సైతం డగౌట్ చేరడంతో పవర్ ప్లేలోనే టీమిండియా ఏ రెండు బిగ్ వికెట్లు కోల్పోయింది. ముక్కోణపు సిరీస్ మూడో మ్యాచ్‌లో భారత ఏ జట్టుకు శుభారంభం దక్కలేదు. శ్రీలంక ఏ బౌలర్లను ఉతికేసి భారీ స్కోరందిస్తారనుకుంటే ఓపెనర్లు తేలిపోయారు. ఐపీఎల్‌లో రికార్డు శతకంతో రెచ్చిపోయిన వైభవ్ సూర్యవంశీ(21), మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడిన ప్రభ్‌సిమ్రన్ సింగ్(11)లు విఫలమయ్యారు. తన మార్క్ విధ్వంసంతో



చెలరేగాలనుకున్న వైభవ్‌ను సమన్ అరాచిగే ఔట్ చేశాడు.

# అంతర్జాతీయ టీ20ల్లో దీప్తి దూకుడు
# అత్యధిక వికెట్ల రికార్డు కైవసం

అంతర్జాతీయ క్రికెట్‌లో భారత మహిళల జట్టు సీనియర్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ చరిత్ర సృష్టించింది. టీ20 ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లోనే రెచ్చిపోయిన దీప్తి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అవతరించింది. బర్మింగ్‌హామ్‌లో పాకిస్థాన్‌పై ఐదు వికెట్లు తీసిన ఈ ఆల్‌రౌండర్ 166 వికెట్లతో థాయ్‌లాండ్ బౌలర్ థిపట్చా పుత్థవాంగ్‌రికార్డును బద్ధలు కొట్టింది. నిఖార్సైన ఆల్‌రౌండర్‌గా భారత జట్టు విజయాల్లో కీలకమవుతున్న దీప్తి శర్మ మరో రికార్డు పట్టేసింది. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న మహిళల టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై ఐదు వికెట్లతో మెరిసిన దీప్తి.. అత్యధిక వికెట్ల రికార్డు సొంతం చేసుకుంది.



పాక్ టాపార్డర్‌ను కూల్చి.. భారత్‌కు అదినూ విజయాన్ని కట్టబెట్టిన తను.. అంతర్జాతీయ టీ20ల్లో 166 వికెట్లతో అగ్రస్థానం దక్కించుకుంది.

# ఇండియా వర్సెస్ పాకిస్థాన్ గొడవ
# పడ్డ క్రికెటర్లుఫేక్ వీడియో వైరల్

**బర్మింగ్‌హామ్:** ఇది ఏఐ జమానా. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందర్నీ అట్రాక్ట్ చేస్తోంది. అలాగే కన్ఫ్యూజ్ కూడా చేస్తోంది. ఏది మంచో ఏది చెడో తెలియని సందర్భం ఎదురవుతోంది. కొన్ని ఏఐ వీడియోలు ఇక జనాలను తీవ్ర టెన్షన్‌లోకి నెట్టేస్తున్నాయి. వీడియో మాయాజాలంతో క్రికెట్ అభిమానుల్ని కొందరు బోల్తా కొట్టిస్తున్నారు. టీ20 వరల్డ్‌కప్‌లో ఆదివారం దాయాది పాకిస్థాన్‌తో ఇండియా తలపడింది. ఆ మ్యాచ్‌లో 64 రన్స్ తేడాతో భారత్ విక్టరీ కొట్టింది. కానీ హర్మన్‌ప్రీత్ సేన, పాక్ క్రికెటర్ల మధ్య గొడవ జరిగినట్లు ఓ వీడియో వైరల్ అవుతోంది. కానీ వాస్తవానికి మ్యాచ్‌లో అలాంటి సందర్భం ఏదీ చోటుచేసుకోలేదు. భారతీయ బ్యాట్ వుమెన్‌ను ఓ పాకిస్తానీ క్రికెటర్ రెచ్చగొ



ట్టినట్లుగా ఆ వీడియోలో ఉన్నది. ఆ సమయంలో భారత బ్యాటర్ కూడా పాక్ ప్లేయర్‌పై చేయి చేసుకున్నట్లు వీడియోలో ప్రజెంట్ చేశారు. ఇక అంపైర్లు వచ్చి ఆ గొడవను సద్దుమణిగేలా చేశారు. వాస్తవానికి మ్యాచ్‌లో ఇలాంటి ఘటన ఏమీ జరగలేదు. కానీ కృత్రిమ మేధతో సృష్టించిన ఆ ఫేక్ వీడియో క్రికెట్ అభిమానులను గందరగోళంలోకి నెట్టేసింది. ఆ ఫేక్ వైరల్ వీడియోను ఓసారి మీరూ చూడండి.

## క్రికెట్‌లో అతడొక జెంటిల్మన్ యువతకు స్ఫూర్తి

అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన కేన్ విలియమ్సన్‌పై సచిన్ టెండూల్కర్ ప్రశంసలు కురిపించాడు. 16 ఏళ్ల కెరీర్లో ఎన్నో ఘనతలు సాధించిన కేన్ మామ ఆటకు తాను ఫిదా అయ్యానని సచిన్ పేర్కొన్నాడు. సోమవారం ఎక్స్ వేదికగా విలియమ్సన్ క్రికెట్ నైపుణ్యాన్ని, ప్రశాంతమైన అతడి వ్యక్తిత్వాన్ని మాస్టర్ బ్లాస్టర్ కొనియాడాడు. న్యూజిలాండ్ క్రికెట్‌లో దిగ్గజంగా పేరొందిన మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ఉన్నట్టుండి వీడ్కోలుతో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. మరో రెండు మూడేళ్లు ఆడగల సత్తా ఉన్నప్పటికీ రిటైర్మెంట్ కబురు వినిపించి మరొకరికి అవకాశమిచ్చాడు. ఇంగ్లండ్ సిరీస్ మధ్యలోనే అల్విదా చెప్పేసిన విలియమ్సన్‌పై సచిన్ టెండూల్కర్ ప్రశంసలు కురిపించాడు. 'నేను క్రికెట్ ఆడే రోజుల నుంచి చూసిన వాళ్లలో సాంకేతికంగా ఉన్నతమైన అద్భుతమైన బ్యాటర్ విలియమ్సన్. క్రీజులో బ్యాలన్స్, టైమింగ్, అన్నింటికంటే ముఖ్యంగా అతడి ప్రశాంతత వంటివి అతడిని ప్రపంచ క్రికెట్‌లో నిలకడైన ఆటగాడిగా గుర్తింపునిచ్చాయి. అతడొక జెంటిల్మన్. యువతరానికి అతడు స్ఫూర్తి. అతడు అనూహ్యంగా వీడ్కోలు పలకడం కొంతమంది బౌలర్లకు పెద్ద ఊరట. అతడి తదుపరి ప్రయాణంలో అంతా శుభమే జరగాలని కోరుకుంటున్నా' అని సచిన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు. టెస్టు ఛాంపియన్



ఫ్యాబ్ -4లో తన జోరు చూపించిన విలియమ్సన్.. విరాట్ కోహ్లీ, జో రూట్, స్టీవ్ స్మిత్‌లతో పోటీగా క్రేజ్ సంపాదించుకున్నాడు. 2021లో న్యూజిలాండ్‌ను ప్రపంచ టెస్టు ఛాంపియన్‌గా నిలిపాడు. అంతేనా.. 2019లో బ్లాక్ క్యాప్స్‌ను వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ చేర్చిన విలియమ్సన్.. అంపైర్ నిర్ణయంతో కప్ చేజారినా కోట్లాది మంది మనసులు గెలుచుకున్నాడు. నిరుడు నవంబంర్‌లో అంతర్జాతీయ టీ20లకు గుడ్ బై చెప్పిన కేన్ మామ.. ఇప్పుడు తనకెంతో ఇష్టమైన టెస్టు, వన్డే ఫార్మాట్ల నుంచి కూడా వైదొలిగాడు. ఐపీఎల్‌లోనూ తనదైన శైలిలో మెరుపులు మెరిపించిన కేన్ మామ.. సన్ రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

## సూపర్ ఓవర్‌లో ఓడిన ఇండియా
### లంక క్రికెటర్లతో సూర్యవంశీ ఘర్షణ




**డంబుల్లా:** ముక్కోణపు వన్డే టోర్నీలో ఇండియా-ఏతో ఇవాళ జరిగిన రసవత్తర మ్యాచ్‌లో శ్రీలంక-ఏ జట్టు సూపర్ ఓవర్‌లో విక్టరీ కొట్టింది. తొలుత ఇద్దరి మధ్య మ్యాచ్ టై కాగా, ఆ తర్వాత సూపర్ ఓవర్ ఆడారు. సూపర్ ఓవర్‌లో శ్రీలంక విధించిన లక్ష్యాన్ని భారత్ అందుకోలేకపోయింది. సూపర్ ఓవర్‌లో ఏడు రన్స్ తేడాతో ఇండియా ఓడింది. తొలి మూడు బంతులను షెడ్జ్ ఆడగా, చివరి మూడు బంతులను సూర్యవంశీ ఆడారు. కానీ అతను కేవలం 5 రన్స్ మాత్రమే చేశాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత శ్రీలంక ప్లేయర్లు, సూర్యవంశీ మధ్య వాగ్వాదం జరిగింది. సూర్యవంశీ, లంక ప్లేయర్లు ఒకర్ని ఒకరు తోసుకున్నారు. ఓ లంక ప్లేయర్ ఆ గొడవను ఆపాడు. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఇండియా 49.2 ఓవర్లలో 265 రన్స్ చేసి ఆలౌటైంది. అయితే చేజింగ్‌లో తగ్గాఫార్ నడిచింది. ఇరు జట్లు విజయం కోసం తీవ్రంగా పోరాడాయి. నిర్ణీత 50 ఓవర్లలో శ్రీలంక ఏ జట్టు 9 వికెట్లు కోల్పోయి 265 రన్స్ చేసింది. ఆఖరి బంతికి రెండు రన్స్ అవసరం కాగా, చమిక గుణశేఖర రనౌట్ అయ్యాడు. దీంతో మ్యాచ్ టై అయ్యింది. మ్యాచ్ టై కావడంతో.. శ్రీలంక, భారత కెప్టెన్లు సూపర్ ఓవర్ ఆడేందుకు సముఖత వ్యక్తం చేశారు. కాసేపు మైదానంలోనే అంపైర్లతో చర్చ జరిగింది. అప్పటికే లైట్ డిమ్ కావడం వల్ల సూపర్ ఓవర్ జరుగుతుందో లేదో టెన్షన్ ఉండే. కానీ సూపర్ ఓవర్‌లో ఫస్ట్ శ్రీలంక బ్యాటింగ్ చేసింది. భారత పేసర్ అర్షద్ ఖాన్ ఆ ఓవర్ వేశాడు. ఆ సూపర్ ఓవర్‌లో శ్రీలంక వికెట్ నష్టపోకుండా 16 రన్స్ స్కోరు చేసింది. 17 రన్స్ టార్గెట్‌తో సూపర్ ఓవర్‌లో బరిలోకి దిగిన భారత్.. కేవలం 10 రన్స్ మాత్రమే చేసింది. దీంతో శ్రీలంక ఏ జట్టును విజయం వరించింది. ఇండియన్ ఇన్నింగ్స్‌లో సూర్యవంశీ 21, రుతురాజ్ 37, సూర్యాంశ్ షెడ్జ్ 72, విప్రాజ్ నిఘమ్ 51 రన్స్ చేశారు. చేజింగ్‌లో లంక బ్యాటర్ సమరవిక్రమ అద్భుత బ్యాటింగ్ చేశాడు. అతను కీలకమైన 93 రన్స్ చేశాడు. లంక బ్యాటర్లలో డిక్‌వెల్ల 37, ఫెర్నాండో 22, వనుజ సహాన్ 25 రన్స్ చేశారు. అయితే థ్రిల్లింగ్‌గా సాగిన మ్యాచ్‌లో చివరకు ఎందుకు ఘర్షణ జరిగిందో ఇంకా స్పష్టంగా తెలియదు. సూర్యవంశీ, షెడ్జ్ జోడిని సూపర్ ఓవర్‌లో విజయవంతంగా లంకబౌలర్లు అడ్డుకోగలిగారు.

# బడిసె వీరుడు వచ్చేస్తున్నాడు
# దోహా డైమండ్ లీగ్‌తో బరిలోకి

ఏడాది కాలంగా పలు పోటీలకు దూరమైన నీరజ్ చోప్రాబరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నాడు. వెన్ను గాయం నుంచి కోలుకుని ఫిటెనెస్ సాధించిన చోప్రా.. కామన్‌వెల్త్ క్రీడలకు ముందే ఈటెను విసరనున్నాడు. జూన్ 19 నుంచి మొదలయ్యే దోహా డైమండ్ లీగ్‌లో భారత స్టార్ పోటీ పడనున్నాడు. ఈ టోర్నీలో మెరిసి కామన్‌వెల్త్ క్రీడల్లో పతకం పట్టేయాలని చోప్రా భావిస్తున్నాడు. భారత అథ్లెటిక్స్‌లో కొత్త చరిత్ర లిఖించిన నీరజ్ చోప్రా త్వరలోనే పునరాగమనం చేయనున్నాడు. చివరగా నిరుడు జపాన్‌లో వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో పోటీపడిన చోప్రా.. దోహా డైమండ్ లీగ్‌లో ఆడనున్నాడు. స్విట్జర్లాండ్‌లో కోలుకుని, ఫిట్‌నెస్ మెరుగుపరచుకున్న జావెలిన్ త్రోయర్.. దేశం గర్వపడేలా చేయాలని ఉవ్విళ్లూరుతున్నాడు. మొన్నటివరకూ చోప్రా రీ ఎంట్రీపై నెలకొన్న సందేహాలు పటాపంచలవ్వగా.. ప్రత్యర్థుల్లో కంగారు మొదలైంది. ఎందుకంటే నిరుడు ఇదే టోర్నీలో 90 మీటర్ల దూరం ఈటెను విసిరిన చోప్రా.. వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిస్తే కామెన్‌వెల్త్‌లో పతకం ఖాయమైనట్టే. వరసగా రెండు ఒలింపిక్స్‌లో పసిడి, రజతంతో మెరిసిన నీరజ్ చోప్రా కామన్‌వెల్త్ క్రీడలకు ఎంపికయ్యాడు.

# ఫుట్‌బాల్ రిఫరీకి అవమానం విమానాశ్రయం
## నుంచి వెనక్కి పంపిన అమెరికా అధికారులు



ఫిఫా ప్రపంచకప్ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నవేళ అమెరికా అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. వరల్డ్‌కప్ మ్యాచ్‌లకు వెళ్లకుండా సోమాలియా రిఫరీని దేశంలోకి రాకుండా అడ్డుకున్నారు. మ్యాచ్ అధికారి రిఫరీ ఒమర్ అబ్దుల్‌కదీర్ అర్తానూను వెనక్కి పంపించేశారు. ఫుట్‌బాల్ పండుగ సమయంలో ఇలా జరగడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఫిఫా కీలక నిర్ణయం తీసుకుంది. ఆఫ్రికా దేశమైన సోమాలియాకు చెందిన అబ్దుల్‌కదీర్ అర్తాన్‌కు రిఫరీగా మంచి పేరుంది. సాకర్ వరల్డ్‌కప్ 2026 మ్యాచ్‌లకు రిఫరీగా అతడు ఎంపికయ్యాడు. దాంతో.. ఆతిథ్య దేశమైన అమెరికాకు వెళ్లిన అర్తాన్‌కు చేదు అనుభవం ఎదురైంది. రైటర్స్ మీడియా కథనం ప్రకారం అర్తాన్ జూన్ 6వ తేదీన ఇస్తాంబుల్ మీదుగా మియామి చేరుకున్నాడు. కానీ, అమెరికా సరిహద్దు అధికారులు అతడిని విమానాశ్రయంలోనే అడ్డుకున్నారు. తాను రిఫరీని అని, ఫుట్‌బాల్ మ్యాచ్‌ల నిర్వహణకు తాను వెళ్లాల్సి ఉందని అబ్దుల్‌కదీర్ ఎంత చెప్పినా వారు వినిపించుకోలేదు. విమానాశ్రయం నుంచే అతడిని వెనక్కి పంపించేశారు.

# ఫిఫా వరల్డ్‌కప్‌లో కొత్త ఒరవడి క్రికెట్
# 'స్నికో మీటర్' పనికొచ్చిందిలా



ఆద్యంతం ఉత్కంఠగా సాగుతున్న ఫిఫా వరల్డ్ కప్ అభిమానులను అలరిస్తోంది. ఈసారి సాకర్ పండుగ ప్రత్యేకత ఏంటంటే.. మును పెన్నడూ లేని విధంగా గోల్ నిర్ధరణ కోసం క్రికెట్ పరిజ్ఞానం ఉపయోగించారు. క్రికెట్‌లో చాలా సాధారణంగా కనిపించే స్నికో మీటం వాడకం అందరిలోనూ ఆసక్తి రేపింది. స్వీడన్, ట్యునీషియా మ్యాచ్‌లో స్నికో మీటర్ ఆధారంగా గోల్ వేసింది ఎవరు అనేది నిర్ణయించారు. గ్రూప్ ఎఫ్‌లోని స్వీడన్ తొలి మ్యాచ్‌లో అదరగొట్టింది. ట్యునీషియాపై 5-1తో జయభేరి మోగించి ముందంజ వేసింది. అయితే.. మ్యాచ్‌లో నాలుగో గోల్ నిర్ధరణపై ఉత్కంఠ నెలకొనగా రిఫరీలు క్రికెట్ పరిజ్ఞానాన్ని ఆశ్రయించారు. క్రికెట్‌లో బ్యాట్‌కు బంతి తగిలిందా లేదా అనేది తెలుసుకోవడం కోసం ఉపయోగించే ఈ సాంకేతికతను గోల్ నిర్ధరణకు వాడారు. సబిస్టిట్యూట్‌గా వచ్చిన మాట్టియాస్ స్వాన్‌బెర్గ్ 18 సెకన్లలోనే గోల్ కొట్టగానే స్వీడన్ ఆటగాళ్లు సంబురాల్లో మునిగిపోయారు. అయితే.. అసిస్టెంట్ రిఫరీ మాత్రం కార్డు చూపిస్తూ గోల్ కాదని చెప్పాడు. దాంతో, స్వీడన్ ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది అసంతృప్తి వ్యక్తం చేశారు. అలెగ్జాండర్ ఇజాక్ కాలు సైతం తగిలినట్టు అనిపించడంతో గోల్ కొట్టింది ఎవరు అనేది తేల్చడం కోసం రిఫరీలు స్నికో మీటర్ సాయం తీసుకున్నారు. స్నికోలో ఇజాక్ కాలు దాటిన తర్వాత స్పైక్ కనిపించింది. సో.. ఆ గోల్ కొట్టింది స్వాన్‌బెర్గ్ అని తేలింది.

## స్పీడ్ సిక్స్‌ప్యాక్ చూసి షాకైన ఫుట్‌బాల్ దిగ్గజం

ఫిఫా ప్రపంచ కప్ 2026లో బ్రెజిల్-మొరాకో మ్యాచ్ సందర్భంగా ఓ సరదా ఘటన చోటు చేసుకుంది. బ్రెజిల్ ఫుట్‌బాల్ దిగ్గజం రొనాల్డో నజారియో, ప్రముఖ యూట్యూబర్ ఐషోస్పీడ్(స్పీడ్) మధ్య జరిగిన ఆసక్తికర సంభాషణ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. న్యూయార్క్‌లో జరిగిన ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు వచ్చిన రొనాల్డో.. స్పీడ్‌ను కలిశాడు. ఈ సందర్భంగా స్పీడ్ కండలు, సిక్స్‌ప్యాక్‌ను చూసి షాకయ్యాడు. 'ఇవన్నీ నిజమైన కండలేనా లేక ఏమైనా స్టెరాయిడ్స్ తీసుకుంటున్నావా అని స్పీడ్‌ను రొనాల్డో ప్రశ్నించాడు. 'ఇదంతా నేచురల్. నా కండలు సహజంగా వచ్చాయని నిరూపించుకునేందుకు బ్లడ్ టెస్ట్ చేయించుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నాను' అని స్పీడ్ ఉత్సాహంగా సమాధానిమిచ్చాడు. అనంతరం రొనాల్డో తన కండలపై సందేహం వ్యక్తం చేయడాన్ని తాను ప్రశంసగా తీసుకుంటానని స్పీడ్ పేర్కొన్నాడు. ఈ సరదా సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు కూడా ఇద్దరి మధ్య జరిగిన చమత్కార సంభాషణను చూసి నవ్వుకుంటున్నారు.

## డిప్రెషన్‌లోకి వెళ్లా క్రికెట్‌ను
### వదిలేయాలనుకున్నా శ్రేయాంక పాటిల్




భారత మహిళల జట్టు స్టార్ స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ తన కెరీర్‌లో ఎదుర్కొన్న అత్యంత కఠినమైన దశ గురించి తాజాగా పంచుకుంది. గాయాల కారణంగా ఆమె చాలా కాలం పాటు ఆటకు దూరమైన సంగతి తెలిసిందే. బొటన వేలు ఫ్రాక్చర్, మణికట్టు గాయం కారణంగా వన్డే ప్రపంచ కప్ 2025, ఐపీఎల్ 2025లో చోటు కోల్పోయింది. ఆ సమయంలో డిప్రెషన్‌కు గురయ్యానని శ్రేయాంక వెల్లడించింది. ఆదివారం భారత్-పాక్ మ్యాచ్ అనంతరం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలు తెలిపింది. 'చాలాకాలం పాటు నన్ను గాయాలు తీవ్రంగా వేధించాయి. ఆ సమయంలో డిప్రెషన్‌లోకి వెళ్లాను. ఒకానొక దశలో క్రికెట్‌ను వదిలేయాలని అనుకున్నాను. కానీ నా మనసులో ఒక స్వరం ఎప్పుడూ వినిపించేది. 'నువ్వు ఈ ఆటను ప్రేమిస్తున్నావు.. ఆ ప్రేమ కోసమే ఇక్కడ ఉన్నావు.. నువ్వు కచ్చితంగా క్రికెట్ ఆడి తీరాలి' అని ప్రతిక్షణం నా మనసు నాకు గుర్తు చేసేది. నేను ఇష్టపడే పనిని ఎలా వదిలేస్తాను అందుకే ధైర్యంగా నిలబడ్డాను. నాన్న ఎప్పుడూ నాతో మాట్లాడేవారు. కుటుంబ సభ్యులు అండగా నిలిచారు. నా చుట్టూ ఉన్న వాళ్లంతా నన్ను ప్రోత్సహించారు. ఆ మద్దతే నన్ను ముందుకు నడిపించింది. ఇప్పుడు మళ్లీ మైదానంలోకి రావడం చాలా ఆనందంగా ఉంది' అని శ్రేయాంక పేర్కొంది.

**బుమ్రా సలహాలు పని చేశాయి..**

భారత స్టార్ పేసర్ బుమ్రా తనకు ఇచ్చిన సలహాలను కూడా శ్రేయాంక గుర్తు చేసుకుంది. గాయాల నుంచి కోలుకునే సమయంలో బుమ్రాతో అనేక విషయాలు చర్చించానని తెలిపింది. 'ఒత్తిడిలో బౌలింగ్ ఎలా చేయాలి యార్కర్లు ఎలా ప్రాక్టీస్ చేయాలి వంటి ఎన్నో ప్రశ్నలు బుమ్రాను అడిగాను. ఆయన ఫాస్ట్ బౌలర్.. నేను స్పిన్నర్.. అయినప్పటికీ డెత్ ఓవర్లలో బౌలింగ్ చేసే విషయంలో చాలా సూచనలు ఇచ్చారు. 'క్రికెట్‌లో గాయాలు సహజం.. ప్రతి ప్లేయర్ ఇలాంటి దశను ఎదుర్కొంటాడు. నువ్వు చిన్న వయసులోనే ఈ అనుభవం పొందుతున్నావు.

## భారత్‌తో హ్యాండ్‌షేక్ వివాదం
### పాకిస్థాన్ కోచ్ రియాక్షన్ ఇదే

మహిళల టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా బర్మింగ్‌హామ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లోనూ ఇరుజట్ల ప్లేయర్లు హ్యాండ్‌షేక్ ఇచ్చుకోలేదు. టాస్ సమయంలో, మ్యాచ్ ముగిసిన తర్వాత ప్లేయర్లు హ్యాండ్‌షేక్ చేసుకోకపోవడంతో దీనిపై మళ్లీ చర్చ మొదలైంది. మ్యాచ్ అనంతరం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాకిస్థాన్ కోచ్ వహాబ్ రియాజ్‌కు ఈ అంశంపై ప్రశ్న ఎదురైంది. మ్యాచ్ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఓ రిపోర్టర్ ఈ అంశాన్ని ప్రస్తావించాడు. 'ఇది రాజకీయ అంశమని తెలిసినా అడుగుతున్నాను. ఇరు జట్ల ప్లేయర్లు, సపోర్ట్ స్టాఫ్ మధ్య సంబంధాలు ఎలా ఉన్నాయి మైదానం వెలుపల స్నేహపూర్వకంగా ఉంటున్నారా లేక దూరంగానే ఉంటున్నారా హ్యాండ్‌షేక్‌పై మీ అభిప్రాయం ఏంటి అని ప్రశ్నించాడు. దీనికి వహాబ్ రియాజ్ సమాధానమిచ్చాడు. 'హ్యాండ్‌షేక్ చేసుకోకపోవడానికి గల కారణాలు ఏమిటో నాకు తెలియదు. నేను చాలా కాలం క్రితమే క్రికెట్‌కు దూరమయ్యాను. అయితే పరిస్థితులు ఇలాగే కొనసాగాలనుకుంటే అలాగే కొనసాగనివ్వండి. హ్యాండ్‌షేక్ వల్ల పెద్దగా ఒరిగేది కూడా ఏమీ లేదు' అని తెలిపాడు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# సినిమా అవకాశం పేరుతో వేధింపులు క్యాస్టింగ్ ఆర్టిస్ట్‌పై నటి ఫిర్యాదు




సినిమా అవకాశాలు ఇప్పిస్తానని నమ్మించి ఓ క్యాస్టింగ్ ఆర్టిస్ట్ తనతో అనుచితంగా ప్రవర్తించాడంటూ ఓ సినీ నటి పోలీసులను ఆశ్రయించిన ఘటన హైదరాబాద్‌లో కలకలం రేపుతోంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, సినిమా రంగంలో కొన్నేళ్లుగా పనిచేస్తున్న ఓ నటికి 'ఆకాశంలో ఓ తార' అనే చిత్రంలో హీరోయిన్ స్నేహితురాలి పాత్ర ఇప్పిస్తానంటూ ప్రసాద్ అనే క్యాస్టింగ్ ఆర్టిస్ట్ పరిచయం అయ్యాడు. ఆ అవకాశంతో ఆమె సినిమాలో నటించగా, షూటింగ్ 2025 అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య పూర్తయిందని సమాచారం. అయితే సినిమా పూర్తయిన తర్వాత కూడా ఆమెకు చెల్లించాల్సిన పారితోషికం రూ.90 వేలు, అలాగే ప్రయాణ ఖర్చుల కింద ఇవ్వాల్సిన రూ.38 వేల మొత్తాన్ని ఇవ్వకుండా కాలయాపన చేసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. పలుమార్లు డబ్బుల కోసం అడిగినా సరైన స్పందన రాలేదని బాధితురాలు ఆరోపించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో తనకు రావాల్సిన బకాయిల గురించి మాట్లాడేందుకు బంజారాహిల్స్‌లోని ఓ సినీ నిర్మాత కార్యాలయం వద్దకు రావాలని ప్రసాద్ పిలిచినట్లు ఆమె తెలిపింది. అక్కడికి వెళ్లిన తర్వాత డబ్బులు ఇవ్వకుండా బెదిరించడమే కాకుండా, బలవంతంగా కారులో తీసుకెళ్లాడని ఫిర్యాదులో పేర్కొంది. అనంతరం మరిన్ని సినిమా అవకాశాలు కల్పిస్తానని చెప్పి, తన వ్యక్తిగత కోరికలు తీర్చాలని ఒత్తిడి తెచ్చినట్లు బాధితురాలు ఆరోపించింది. ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె విషయాన్ని తన తల్లికి చెప్పినట్లు సమాచారం. దీంతో బాధితురాలి తల్లి నిందితుడిని ఫోన్‌లో సంప్రదించి ప్రశ్నించగా, తనను కూడా దుర్భాషలాడి బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితుడి నుంచి రక్షణ కల్పించడంతో పాటు తగిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు పోలీసులను కోరింది. ఫిర్యాదు స్వీకరించిన బంజారాహిల్స్ పోలీసు లు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. బాధితురాలి ఆరోపణలపై ఆధారాలు సేకరిస్తున్నామని, కేసుకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# పెళ్లిరోజున పెద్ద సర్‌ప్రైజ్ ఇచ్చిన ఉపాసన కవల పిల్లల ఫోటో వైరల్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌కు ప్రస్తుతం డబుల్ సెలబ్రేషన్స్ నడుస్తున్నాయి. ఒకవైపు ఆయన నటించిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేస్తుండగా, మరోవైపు జూన్ 14న రామ్ చరణ్–ఉపాసన దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. దీంతో మెగా అభిమానుల్లో ఆనందం రెట్టింపైంది. అయితే రామ్ చరణ్, ఉపాసన దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షల వర్షం కురిపించారు. 2012 జూన్ 14న వివాహ బంధంతో ఒక్కటైన ఈ జంట, టాలీవుడ్‌లో అత్యంత అభిమానించబడే సెలబ్రిటీ కపుల్స్‌లో ఒకరిగా నిలిచింది ఈ ప్రత్యేక సందర్భంగా ఉపాసన కొణిదెల సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ అభిమానులను భావోద్వేగానికి గురి చేసింది. తమ ముగ్గురు పిల్లల చిన్న చేతులను చూపిస్తూ ఓ అందమైన ఫోటోను ఆమె పంచుకున్నారు. ఫోటోతో పాటు (మనసు నిండిపోయింది) అనే క్యాప్షన్‌ను జోడించారు. కుటుంబ బంధాలను ప్రతిబింబించే ఈ పోస్ట్ క్షణాల్లోనే వైరల్‌గా మారింది. ఇప్పటికే రామ్ చరణ్–ఉపాసన దంపతులకు కుమార్తె క్లింకార ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల వారి కుటుంబంలోకి కవల పిల్లలు కూడా చేరడంతో ఆనందం మరింత పెరిగింది. తాజా ఫోటోలో ముగ్గురు చిన్నారుల చేతులు కనిపించడంతో అభిమానులు మురిసిపోతు న్నారు. ఉపాసన పోస్ట్‌పై మెగా అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. ఇది కేవలం ఒక ఫోటో కాదు ప్రేమ, కుటుంబ బంధం, వారసత్వానికి ప్రతీక, "హ్యాపీ మ్యారేజ్ యానివర్సరీ అన్నా–వదినా", "ఇలాంటి అందమైన కుటుంబాన్ని చూడటం ఆనందంగా ఉంది" అంటూ కామెంట్లు చేస్తున్నారు. అటు 'పెద్ది' విజయం, ఇటు వివాహ వార్షికోత్సవం, కుటుంబ ఆనందాలు.. ఇలా అన్ని శుభ పరిణామాలు ఒకేసారి రావడంతో రామ్ చరణ్ కుటుంబంలో ప్రస్తుతం పండుగ వాతావరణం నెలకొంది. ఉపాసన షేర్ చేసిన ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల హృదయాలను గెలుచుకుంటోంది.



# నాగార్జునతో అనిల్ రావిపూడి సినిమా ఫిక్స్ వైరల్ కామెంట్స్‌తో పెరిగిన అంచనాలు




టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి మరో ఆసక్తికరమైన కాంబినేషన్‌కు సిద్ధమవుతున్నాడా తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు చూస్తే అక్కినేని నాగార్జునతో సినిమా దాదాపు ఖాయమైనట్లే కనిపిస్తోంది. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అనిల్ రావిపూడి తన కెరీర్‌లో ఇప్పటికే పలువురు అగ్ర హీరోలతో కలిసి బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించారు. ముఖ్యంగా సీనియర్ స్టార్ హీరోలైన మెగాస్టార్ చిరంజీవి, నటసింహం బాలకృష్ణ, విక్టరీ వెంకటేష్‌లతో సినిమాలు చేసి విజయాలు సాధించారు. దీంతో టాలీవుడ్‌లో ఒకే తరం నలుగురు అగ్ర హీరోలతో పనిచేసే అరుదైన అవకాశానికి ఆయన మరింత చేరువయ్యారు. గతంలో నాగార్జున–అనిల్ రావిపూడి కాంబినే షన్‌పై అనేక వార్తలు వచ్చినప్పటికీ అవి ప్రచారాలుగానే మిగిలిపోయాయి. అయితే తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న అనిల్ రావిపూడి చేసిన వ్యాఖ్యలు మరోసారి ఈ కాంబినేషన్‌ను వార్తల్లోకి తెచ్చాయి. ఒక షో ప్రమోషన్స్ సందర్భంగా సీనియర్ నటి రాధ మాట్లాడుతూ, నేను చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జునలతో సినిమాలు చేశాను అని చెప్పగా, వెంటనే స్పందించిన అనిల్ రావిపూడి చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్‌లతో తాను చేసిన సినిమాల పేర్లను ప్రస్తావించారు. అనంతరం "నాగార్జున గారితో మనం త్వరలో తీయబోతున్నాం" అని సరదాగా వ్యాఖ్యానించారు. ఈ మాటలే ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం అనిల్ రావిపూడి విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్‌లతో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్‌పై పని చేస్తున్నారు. మరోవైపు నాగార్జున కూడా తన ప్రతిష్టాత్మక 100వ సినిమాను ఓ ప్రముఖ తమిళ దర్శకుడితో చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత నాగార్జున–అనిల్ రావిపూడి కాంబినేషన్ పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, నాగార్జున 101వ చిత్రాన్ని అనిల్ రావిపూడి దర్శకత్వం వహించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా ఈ సినిమాను 2028 సంక్రాంతి కానుకగా విడుదల చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ ప్రాజెక్ట్ నిజమైతే అనిల్ రావిపూడి ఒక అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకునే అవకాశం ఉంది. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున వంటి నాలుగు సీనియర్ స్టార్ హీరోలతో సినిమాలు తెరకెక్కించిన ఈ తరం దర్శకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందుతారు.

# సినిమాలు మానేసి హిమాలయాలకు వెళ్లిపోదాం అనుకున్నా నివేదా పేతురాజ్ ఎమోషనల్ కామెంట్స్

తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరోయిన్ నివేదా పేతురాజ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇటీవల జరిగిన 'సింగ్ గీతం' సక్సెస్ మీట్‌లో పాల్గొని తన వ్యక్తిగత జీవితం, కెరీర్‌లో ఎదుర్కొన్న కష్టకాలం గురించి భావోద్వేగంగా మాట్లాడారు. 'సింగ్ గీతం' సక్సెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ.. 2023లో నేను సినిమాలు పూర్తిగా మానేయాలని అనుకున్నాను. నా జీవితం తప్పుడు దారుల్లో వెళ్తోందని, కొన్ని తప్పు నిర్ణయాలు తీసుకున్నానని అప్పట్లో అనిపించింది. ఆ సమయంలో నేను చాలా కన్ఫ్యూజన్‌లో ఉన్నాను అని వెల్లడించారు. కానీ ఇప్పుడు 'సింగ్ గీతం' సినిమాతో మళ్లీ జీవితంలో సరైన దారిలోకి వచ్చాను. ఈ సినిమా నాకు కొత్త జీవితాన్ని ఇచ్చింది. నాగ్ అశ్విన్ లేకపోతే ఈ రోజు నేను ఇక్కడ ఉండేదాన్ని కాదు. బహుశా హిమాలయాల్లో ధ్యానం చేసుకుంటూ ఉండేదాన్ని. ఈ సినిమా మంచి ఫలితం ఇస్తుందని నమ్మాను. సినిమా చూసిన తర్వాత నేను భావోద్వేగానికి లోనై ఏడ్చాను అని చెప్పారు. నివేదా చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. ముఖ్యంగా తప్పు నిర్ణయాలు తీసుకున్నాను , "సినిమాలు మానేద్దాం అనుకున్నాను", "హిమాలయాలకు వెళ్లిపోదాం అనిపించింది" వంటి మాటలు ఆమె వ్యక్తిగత జీవితంలో జరిగిన పరిణామాల గురించేనా అనే సందేహాలను అభిమానుల్లో రేకెత్తిస్తున్నాయి. కొంతమంది నెటిజన్లు ఆమె విఫలమైన రిలేషన్‌షిప్‌ను ఉద్దే శించే ఈ వ్యాఖ్యలు చేసి ఉండొచ్చని అభిప్రాయపడుతుండగా, మరికొందరు మాత్రం జీవితంలో ఎదురైన ఒత్తిళ్లు, కెరీర్ పరమైన నిరాశల గురించే మాట్లాడి ఉండొచ్చని చెబు తున్నారు. అయితే ఈ విషయంపై నివేదా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఏదేమైనా, ఒక దశలో సినిమాలకు గుడ్‌బై చెప్పాలనుకున్న నివేదా పేతురాజ్ ఇప్పుడు మళ్లీ సినిమాల్లో చురుకుగా కనిపించేందుకు సిద్ధమవుతుండటం అభిమానులకు ఆనందాన్ని కలిగి స్తోంది. 'సింగ్ గీతం'తో ఆమెకు కొత్త ఆరంభం లభించిందని, ఇకపై మరిన్ని మంచి పాత్రల్లో ఆమెను చూడాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# స్టేజ్‌పై అందరి ముందు విజయ్ మీసం మెలేసిన రష్మిక క్యూట్ ఫొటోలు వైరల్



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ మరోసారి తన సేవా కార్యక్రమాలతో అభిమానుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల తన పెళ్లి రిసెప్షన్ సందర్భంగా సొంత గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు అండగా నిలుస్తానని ప్రకటించిన విజయ్.. ఇప్పుడు ఆ మాటను కార్యరూపంలో చూపించారు. ఇక విజయ్ దేవరకొండ తన భార్య రష్మికతో కలిసి స్వగ్రామమైన తుమ్మన్‌పేటను సందర్శించారు. గ్రామస్థుల మధ్య ఎంతో ఆప్యాయంగా గడిపిన ఆయన, 'ది దేవరకొండ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న 9వ, 10వ తరగతి టాపర్ విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేశారు. మొత్తం 45 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులను విజయ్, రష్మిక స్వయంగా అందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను సాధించగలరనే నమ్మకాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు భారీగా హాజరయ్యారు. తమ గ్రామానికి చెందిన హీరో ఇలా తిరిగి వచ్చి పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేయడం గర్వకారణమని పలువురు గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియాలో కూడా విజయ్ చేపట్టిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది.

### 500ల కోసం 8 గంటలు నిలబడ్డా అదే జరిగితే
## హీరోయిన్‌ని అయ్యేదాన్నే కాదు సమంత



స్టార్ హీరోయిన్ సమంత తన తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' ప్రమోషన్స్‌లో భాగంగా కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. కాలేజీ రోజుల్లో పాకెట్ మనీ కోసం హోటళ్లలో జరిగే ఫంక్షన్లలో రోజుకు రూ.500 చొప్పున 8 గంటల పాటు నిలబడి వెల్‌కమ్ గర్ల్‌గా పనిచేసేదాన్నని ఎమోషనల్ అయ్యారు. చదువులో టాపర్ అయిన తాను ఉన్నత విద్య కోసం ఆస్ట్రేలియా వెళ్లాలని ఆశపడ్డానని, కానీ కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల కుదరలేదని చెప్పారు. ఒకవేళ విదేశాలు వెళ్లుంటే ఇండస్ట్రీకి వచ్చేదాన్ని కాదన్నారు. టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సమంత తాజాగా తన కెరీర్ ప్రారంభ రోజులకు సంబంధించిన కొన్ని సంచలన విషయాలను పంచుకున్నారు. తాను అనుకోకుండానే వెండితెరకు పరిచయమయ్యానని, ఒకవేళ తన చిన్ననాటి కల నెరవేరి ఉంటే ఈ రోజు సినిమాల్లో ఉండేదాన్ని కాదంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. సమంత స్వయంగా నిర్మిస్తూ, నటిస్తున్న తాజా చిత్రం ' మా ఇంటి బంగారం '. నందిని రెడ్డి దర్శకత్వంలో రూపు దిద్దుకుంటున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ప్రముఖ యాంకర్ సుమ కనకాల నిర్వహించిన 'సుమ చాట్ షో'లో సమంతతో పాటు నందిని రెడ్డి కూడా పాల్గొన్నారు.

# ప్రజల కోరిక మేరకే రాజకీయాల్లోకి వస్తున్నా రాఘవ లారెన్స్



ప్రముఖ కొరియోగ్రాఫర్ నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ తమిళనాడు రాజకీయాల్లోకి రావడం దాదాపు ఖాయమైంది. ప్రజలు, అభిమానుల నుంచి లభించిన విశేష మద్దతుతో రాజకీయ అరంగేట్రంపై తాను సానుకూల నిర్ణయం తీసుకున్నానని ఆయన స్పష్టం చేశారు. దీనిపై త్వరలోనే పూర్తిస్థాయి ప్రకటన వెలువరించనున్నట్లు తెలిపారు. చెన్నైలోని తన నివాసంలో అభిమానులతో సమావేశమైన అనంతరం లారెన్స్ మీడియాతో మాట్లాడారు. 'అనేకమంది నన్ను రాజకీయాల్లోకి రావాలని కోరుతున్నారు. ప్రజలే నన్ను ఆహ్వానిస్తు ఒడటం సంతోషంగా ఉంది. అందుకే ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకున్నా' అని రాఘవ లారెన్స్ పేర్కొన్నారు. త్వరలోనే తన తల్లి, మద్దతుదారులతో భారీ సమావేశం నిర్వహించి తన రాజకీయ ప్రయాణానికి సంబంధించిన కీలక వివరాలను వెల్లడిస్తానని చెప్పారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రెండు స్థానాల్లో విజయం సాధించిన ముఖ్యమంత్రి విజయ్.. తిరుచ్చి తూర్పు నియోజకవర్గానికి రాజీనామా చేశారు. ఆ స్థానానికి జరగబోయే ఉప ఎన్నికలో విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' పార్టీ తరఫున లారెన్స్ పోటీ చేస్తారనే ఊహాగానాలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన చేసిన తాజా ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యింది. గతంలో లారెన్స్ ఒక వీడియో సందేశం ద్వారా తన సేవా కార్యక్రమాలను ప్రస్తావిస్తూ.. రాజకీయాల్లోకి రావాలా వద్దా అనే అంశంపై ప్రజల అభిప్రాయం కోరారు. దానికి విశేష స్పందన లభించడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.

### 400 కోట్ల క్లబ్‌కి అడుగు దూరంలో 'పెద్ది'
## పద్దుల చిట్టా బయటపెట్టిన నిర్మాత




పెద్ది' సినిమాతో రామ్ చరణ్ తన కెరీర్ లో బిగ్గెస్ట్ సోలో సక్సెస్ అందుకున్నారు. 'ఆచార్య', 'గేమ్ ఛేంజర్' వంటి డిజాస్టర్ల తర్వాత బాక్సాఫీస్ దగ్గర సత్తా చాటారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పాన్ ఇండియా చిత్రం.. భారీ కలెక్షన్స్ సాధించింది. రెండో వారంలోనూ డీసెంట్ వసూళ్లను రాబడుతూ దూసుకుపోతోంది. ఇప్పటి వరకూ ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా రాబట్టిన కలెక్షన్స్ వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'పెద్ది' సినిమా 10 రోజుల్లో రూ.378 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించగా.. నిన్నటి వసూళ్లు కలుపుకొని వరల్డ్ వైడ్ గా రూ. 393 కోట్లు సొంతం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేంకు అఫీషియల్ పోస్టర్ రిలీజ్ చేశారు. దీని ప్రకారం 11వ రోజు ఆదివారం ఒక్క రోజే ఈ సినిమా రూ.15 కోట్ల గ్రాస్ రాబట్టింది. ఇవాళ సోమవారం మామూలుగానే వసూళ్లు తగ్గుతాయి కాబట్టి, ఒకట్రెండు రోజుల్లో ఈ చిత్రం మైలురాయి రూ.400 కోట్ల క్లబ్‌లోకి చేరే అవకాశం ఉంది.

PUBLISHED AND OWNED BY DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJ-GIRI, TELANGANA - 500083., EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com